
TGTEL/25/A4103

# తెలంగాణవీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.in | హైదరాబాద్ | ఎడిటర్ : కె. శ్రీనివాస్ | సంపుటి:01 సంచిక:115 శనివారం 11 ఏప్రిల్ 2026 | పేజీలు : 08 | వెల: రూ. 3/-

## పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై

# కాంగ్రెస్ ఫోకస్

- మహిళా బిల్లు, డిలిమిటేషన్ అంశాలపై చర్చ
- ఈ రెండు అంశాలపై కాంగ్రెస్ సుదీర్ఘ కసరత్తు
- రాజకీయ లబ్ధికోసంమే ప్రత్యేక సమావేశాలన్న ఖర్గే
- తెలంగాణలో డీ లిమిటేషన్ నూ రేవంత్ నివేదిక సమర్పణ



**న్యూఢిల్లీ,ఏప్రిల్10 తెలంగాణ వీణ**

జాతీయ రాజకీయాల్లో రాబోయే మార్పులు, కేంద్ర ప్రభుత్వ వ్యూహాలను తిప్పికొట్టే దిశగా కాంగ్రెస్ అగ్రనాయకత్వం సమాలోచనలు చేసింది. ముఖ్యంగా పార్లమెంటు ప్రత్యేక సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. మహిళా బిల్లు, సీట్లు పెంపుదల వంటి రెండు అంశాలపై వ్యూహాత్మకంగా ఉండాలని నిర్ణయించారు.దేశ రాజధాని ఢిల్లీ ఇందిరాభవన్‌లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీసమావేశం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. వివరాలు 2లో

## రాష్ట్రపతి, ప్రధానులతో గవర్నర్ భేటీ

**న్యూఢిల్లీ,ఏప్రిల్10(తెలంగాణ వీణ ):**

తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా శుక్రవారం ఢిల్లీలో రాష్ట్రపతి, ప్రధానులను కలుసుకున్నారు. తెలంగాణ గవర్నర్‌గా నియమితులు అయ్యాక ఆయన తొలిసారి ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ముర్మును కలసారు. తనను గవర్నర్‌గా నియమించి పనచేసే అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రధాని మోడీతో కూడా ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మోడీ గవర్నర్‌కు అభినందనలు తెలిపారు.






## అన్నా.. నన్ను దేవుడే పంపిండు...

- మీతో కలిసి పని చేయమని చెప్పిండు
- ఎర్రవల్లిలో కెసిఆర్‌తో జీవన్ రెడ్డి భేటీ
- ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని పలకించిన కెసిఆర్

**గజ్వేల్,ఏప్రిల్10తెలంగాణ వీణ**



బీఆర్‌ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి శుక్రవారం మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సంద ర్భంగా జీవన్‌రెడ్డి కేసీఆర్‌ను పలకరిస్తూ భావోద్వేగానికి లోనయ్యారు. ' అన్నా.. నన్ను దేవుడే పంపిండు.మీతో కలిసి పని చేయమని' అంటూ కేసీఆర్‌ను ఆప్యా యంగా ఆలింగనం చేసుకున్నారు.ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన జీవన్ రెడ్డి , జడ్పీ మాజీ చైర్ పర్సన్ వసంత సురేశ్ దంపతులు కేసీఆర్‌ను కలిసినవారిలో ఉన్నారు. వివరాలు 2లో

## రాజ్యసభ సభ్యుడిగా

# నితీశ్ ప్రమాణం

**న్యూఢిల్లీ,ఏప్రిల్10 తెలంగాణ వీణ**



బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ శుక్రవారం రాజ్యసభ సభ్యునిగా ప్రమాణస్వీకారం చేశారు. రాజ్యసభ ఛైర్మన్ సి.పి రాధాకృష్ణన్ తన ఛాంబర్‌లో నితీష్‌కుమార్ చేత ప్రమాణస్వీ కారం చేయించారు. నితీష్‌కుమార్ హిందీలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి, రాజ్యసభ నేత జెపి నడ్డా, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, న్యాయశాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్‌లు హాజరయ్యారు. అలాగే జెడియు నేత, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజరు కుమార్ ఝా, కాంగ్రెస్ నేత జైరాం రమేష్, బిజెపి ఎంపి మాజీ కేంద్రమంత్రి అయిన రాజీవ్ ప్రతాప్ రూడీ తదితరులు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు. ఎన్‌డిఎ తదుపరి బీహార్ సిఎం ఎవరనేది త్వరలోనే వెల్లడించనుంది.

## కాళేశ్వరాన్ని రెండేళ్లుగా ఎందుకు నానబెట్టారు

- ఇప్పుడే రిపేర్లు చేయడంలో ఆంతర్యం ఏమిటో
- గతంలోనే చేసివుంటే రైతులకు మేలు జరిగేది కదా
- కేవలం కమీషన్ల కోసమేనేమో అన్న అనుమానాలు
- రియల్ ఎస్టేట్ కోసమే ఫ్యూచర్ సిటీ జపం- జిహెచ్‌ఎంసిలో తీవ్ర అవినీతి జరుగుతోంది
- మీడియా సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు కవిత

**హైదరాబాద్,ఏప్రిల్10 తెలంగాణ వీణ**

కాళేశ్వరాన్ని వినియోగంలోకి తేవాలని ప్రభుత్వం నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు.



వివరాలు 2లో



## పిచ్చి వాగుడు వాగితే ఖబర్దార్

- అంగన్‌వాడీలకు సెల్‌ఫోన్లపై దుష్ప్రచారమా
- మండిపడ్డ మంత్రి సీతక్క

**భద్రాద్రి కొత్తగూడెం,ఏప్రిల్10తెలంగాణ వీణ**

అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేయడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని స్త్రీ శిశు సంక్షేమ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క అన్నారు. అంగన్వాడీ అంటే అమ్మఒడి అంటూ సీతక్క అభివర్ణించారు. మినీ అంగన్వాడీలను కాంగ్రెస్ ప్రభుత్వం అప్ గ్రేడ్ చేసిందని.. ఆ టీచర్లకు ఇప్పుడు రూ.2 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్లు కూడా ఇస్తున్నామని పేర్కొన్నారు. వివరాలు 2లో

## లెబనాన్‌లపై దాడుల్లో పౌరుల మృతిపై

# భారత్ ఆందోళన



- ▶దేశ ఇంధన భద్రతకు అధిక ప్రాధాన్యం
- ▶గల్ఫ్ దేశాలతో చర్చలకు కేంద్రమంత్రులు
- ▶విదేశాంగ శాఖ కార్యదర్శి రణ్‌ధీర్ జైస్వాల్ వెల్లడి

**న్యూఢిల్లీ,ఏప్రిల్10(తెలంగాణ వీణ ):**

దేశ ఇంధన భద్రతను బలోపేతం చేసేందుకు కేంద్ర మంత్రులు గల్ఫ్ దేశాల్లో పర్యటిస్తున్నారని విదేశ్శాంగ శాఖ కార్యదర్శి రణ్‌ధీర్ జైస్వాల్ వెల్లడించారు. ఈ మేరకు ఖతార్‌తో ఒప్పందం చేసుకొనేందుకు చర్చలు కొనసాగు తున్నాయన్నారు. అదే సమయంలో పొరుగు దేశాల ఇంధన అవసరాలనూ తీర్చడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.

## కాలిన నోట్ల కట్టల వ్యవహారం

### పదవికి రాజీనామా చేసిన జస్టిస్ యశ్వంత్ వర్మ



**న్యూఢిల్లీ,ఏప్రిల్10(తెలంగాణ వీణ ):**

అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ తన పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపారు. ఢిల్లీలోనితన నివాసంలో కాలిన నోట్ల కట్టలు దొరికిన ఘటనలో ఆయనను తొలగించేందుకు అభిశంసన పక్రియకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే తాజా పరిణామం చోటుచేసుకుంది. గతేడాది మార్చి 14న ఢిల్లీ హైకోర్టు జడ్జిగా ఉన్న సమయంలో జస్టిస్ వర్మ నివాసంలో భారీగా నోట్ల కట్టలు బయటపడటం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దీని ఫలితంగా 2025 జులైలో లోక్‌సభలో 145 మంది, రాజ్యసభలో 63 మంది ఎంపీలు ఆయనపై అభిశంసన తీర్మానానికి నోటీసులు ఇచ్చారు.

## పేదల ప్రభుత్వంపై ప్రతిపక్షాల

# బురద రాజకీయం

- వారికంటిన బురదను మాకు అంటించే ప్రయత్నం
- సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి
- పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం,ఏప్రిల్10తెలంగాణ వీణ**



ప్రతిపక్షానికి చెందిన కొంతమంది వారికి అంటిన బురదని అధికార పార్టీకీ, అధికార పార్టీ నాయకులకు అంటించాలని చూస్తున్నారని ఎవరు ఎన్ని కారుకూతలు కూసినా భవిష్యత్తు లో ఇందిరమ్మ ప్రభుత్వంని ప్రజలు దీవించడానికి సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం నాడు ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం చేగొమ్మలో 1.52 కోట్లతో నిర్మించిన ప్యాక్స్ గోదాములను ప్రారంభించారు.

# పేదల ప్రభుత్వంపై ప్రతిపక్షాల బురద రాజకీయం

మొదటిపేజీ తరువాయి

అలాగే మండలంలో 191 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 58.58 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎవరు ఎన్ని అవాకులు చవాకులు పేలిన ఈ ప్రభుత్వం పేదవారికి అండగా ఉంటుందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని ధాన్యం కొన్న వారం రోజుల్లోనే రైతుల ఖాతాలో నగదు జమ చేస్తున్నామని తెలిపారు. రైతును రాజు చేయడమే ప్రభుత్వ ప్రధాన సంకల్పమని పేర్కొన్నారు. కేవలం నాలుగు నెలల్లోనే రూ. 20,670 కోట్ల మేర రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించామని ఏడాదికి ఎకరానికి రూ. 12 వేలు అందిస్తూ, సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్త గా 3.80 లక్షల మందికి పాస్ పుస్తకాలను అందజేశామన్నారు. ధరణి తో రైతులు ఇబ్బందులు పడ్డారని దాన్ని బంగాళాఖాతంలో వేసి భూ భారతి తీసుకొచ్చామని తెలిపారు. అనంతరం వెంకటాపురంలో దేపంగి శ్రీకాంత్ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న మంత్రి.. అర్హులైన ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సీపీ సునీల్ దత్, మునిసిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, పాలేరు ప్రత్యేక అధికారి రమేష్, ఆర్డీఓ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి పుల్లయ్య, తహసీల్దార్ సైదులు, ఎంపీడీఓ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అన్నా.. నన్ను దేవుడే పంపిండు...

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఇరువురు పలు అంశాలపై చర్చించారు. తాజా రాజకీయాలు, కాంగ్రెస్ తీరును ఆయన కెసిఆర్‌తో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసానికి తొలిసారి వచ్చిన జీవన్ రెడ్డిని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యే డా. కె.సంజయ్, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కె. విద్యాసాగర్ రావు, పార్టీ నేతలు గ్యాదరి బాలమల్లు, మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.' తెలంగాణకు నష్టం జరుగుతున్న సమయంలో మీతో కలిసి పనిచేయాల్సిన అవసరమున్నదని, మీతో కలిసి పనిచేయమని దేవుడే నన్ను మీదగ్గరికి పంపించిండు. చాలా గ్యాప్ తర్వాత ఇన్నాళ్ల కైనా మీతో కలిసిపనిచేసే అవకాశం రావడం సంతోషంగా ఉంది' అంటూ మనసులోని మాటను వ్యక్తం చేశారు. ఈ సంధ్భంగా జీవన్‌రెడ్డిని కేసీఆర్ సన్మానించారు. జీవన్ రెడ్డి కూడా కెసిఆర్‌కు శాలువా కప్పి సన్మానించారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతగా ఉండి, తెలంగాణ తనానికి దర్పణంగా నిలిచే జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరడం, కేసీఆర్‌ను 'అన్నా' అని సంబోధిస్తూ భావోద్వేగానికి లోనవ్వడం చూస్తుంటే.. రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు సంభవించబోతున్నాయని స్పష్టమవుతోంది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి ఈ చేరిక ఒక పెద్ద ఊతమివ్వనుంది.

# పిచ్చి వాగుడు వాగితే ఖబర్దార్

మొదటిపేజీ తరువాయి

అంగన్వాడీలకు గతంలో సెలవులు కూడా ఉండేవి కాదని.. కాంగ్రెస్ సర్కార్‌లో వారికి సెలవులు ఇస్తున్నట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసిన ఘనత మాజీ ప్రధాని, దివంగత ఇందిరా గాంధీకి దక్కుతుందని ప్రశంసించారు. మహిళా శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్‌లో అంగన్వాడీ టీచర్లకు మంత్రి సీతక్క స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. స్మార్ట్ ఫోన్లు పంపిణీ సందర్భంగా తనపై వస్తున్న ఆరోపణలను సీతక్క ఖండించారు. తనపై కొంతమంది పిచ్చి వాగుడు వాగుతున్నారని ఆగ్రహించారు. అసత్య ప్రచారాలతో అబద్దాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. సెల్ ఫోన్ల కొనుగోలుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆన్ లైన్ టెండర్లు వేసిందని.. ఎక్కడా అవినీతి జరగలేదన్నారు. కేంద్రం ఇచ్చిన గైడ్ లైన్ల ద్వారా మాత్రమే రూ.11,600 తక్కువ రేటుతో సెల్ ఫోన్లు ఇస్తున్నామని పేర్కొన్నారు.తమ ప్రభుత్వం ఫోన్లు కొన్నది రూ.11 వేలకే అయితే రూ.14 వేలకు కొన్నట్లుగా ప్రచారం చేస్తున్నారని ఆగ్రహించారు సీతక్క. పేదలకు మంచి చేసే తమ లాంటి వాళ్ల మీద చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్న వారికి లీగల్ నోటీసులు ఇస్తామని మంత్రి హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ పని చేసినా గత ప్రభుత్వ పాలకులకు నిద్రపట్టడం లేదని విమర్శించారు. నిజాలు ఉంటే నిరూపించాలని, అంతేగాని బట్ట కాల్చి మీద వేస్తామంటే ఉరుకునే పరిస్థితి లేదని మంత్రి సీతక్క హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

# పదేళ్లలో తెలంగాణను ఆగం చేశారు

## ఇప్పడేమో ఘనకార్యాలు చేసినట్లు బిల్డప్

## హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ జూపల్లి

హైదరాబాద్,ఏప్రిల్10తెలంగాణ వీణ

గత ప్రభుత్వ నాయకులకు సరైన ఆలోచన, అవగాహన లేక రాష్ట్రానికి తీవ్ర నష్టం చేశారని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు. నీళ్లు లేని చోట మాత్రం పదేళ్లలో అనేక ప్రాజెక్టులు కట్టారని విమర్శించారు. కాళేశ్వరం ఇందుకు నిదర్శనమని అన్నారు. పలమూరులో పదేళ్లుగా ఒక్క పని చేయలేదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ధనిక రాష్ట్రం అప్పగిస్తే, రూ.8 లక్షల కోట్లు ఎందుకు అప్పు చేశారని విమర్శించారు. పాలమూరు ప్రాజెక్టు కాలువలకు ఇంకా అనుమతే రాలేదన్న జూపల్లి.. పాలమూరు ప్రాజెక్టుపై రాజకీయాలు చేస్తోంది మీరా? మేమా? అని నిలదీశారు. పాలమూరు ప్రాజెక్టును 80శాతం పూర్తి చేశామని అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. అబద్దాలతోనే పాలన చేశారని, ప్రజలను మోసం చేశారని అన్నారు. హరీష్ వ్యాఖ్యలపై మంత్రి మండిపడ్డారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులు 80 శాతం పూర్తయ్యాయని హరీశ్‌రావు చెబుతున్న మాటల్లో ఏమాత్రం వాస్తవం లేదని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. రూ.80 వేల కోట్ల అంచనా వ్యయం ఉన్న ప్రాజెక్టులో కేవలం రూ.25 వేల కోట్లు పూర్తి చేశారని నిలదీశారు.

# పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై కాంగ్రెస్ ఫోకస్

మొదటిపేజీ తరువాయి

కేంద్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల నేపథ్యంలో ప్రధాన ప్రతిపక్షంగా అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు ఈ భేటీని ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన ఈ కీలక సమావేశం ప్రారంభమైంది. ఈ భేటీకి కాంగ్రెస్ పార్టీకి చెందిన అగ్రనేతలు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. అనారోగ్య కారణాల దృష్ట్యా సోనియా గాంధీ, సీనియర్ నేత పి. చిదంబరం వర్చువల్‌గా పాల్గొన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, సల్మాన్ ఖుర్షీద్, అంబికా సోనీ, సచిన్ పైలట్, భూపేశ్ బఘేల్ తదితరులు ప్రత్యక్షంగా హాజరయ్యారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుక్కు ఈ సమావేశంలో పాల్గొని తమ రాష్ట్రాల నివేదికలను సమర్పించారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలను ప్రకటించిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రధానంగా ఈ క్రింది అంశాలపై తన వాణిని వినిపించాలని నిర్ణయించింది. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుపై కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన వైఖరిని ఖరారు చేయనుంది. ఓబీసీ మహిళలకు ఉప కోటా కల్పించాలనే డిమాండ్‌పై కూడా చర్చించారు. 2026 తర్వాత జరగనున్న నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు జరిగే అన్యాయంపై సీఎంలు రేవంత్ రెడ్డి, సిద్ధరామయ్య తమ వాదనలు వినిపించారు. అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్తతలు, భారతదేశంపై వాటి ప్రభావం, భారత్ అనుసరిస్తున్న విదేశాంగ విధానంపై చర్చించారు. కేవలం మూడు రోజుల పాటు జరగనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకురాబోయే బిల్లులను ఎలా అడ్డుకోవాలి లేదా చర్చలో ఎలా పైచేయి సాధించాలనే అంశంపై సభ్యులకు కాంగ్రెస్ అగ్రనేతలు దిశానిర్దేశం చేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నరేంద్రమోదీ ప్రభుత్వం అనూహ్యంగా ప్రత్యేక సమావేశాలను పిలవడంతో ఈ అచిఅ భేటీకి ప్రాధాన్యం సంతరించుకుంది. ముఖ్యంగా తెలంగాణ వంటి రాష్ట్రాల్లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పార్టీ బలోపేతంపై సీఎం రేవంత్‌రెడ్డి సీడబ్ల్యూసీ సమావేశంలో కీలక ప్రసంగం చేసే అవకాశం ఉంది. సీడబ్ల్యూసీ సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ఎన్నికల ప్రయోజనాల కోసమేనని చెప్పారు. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం నుంచి అధికారికంగా ఎటువంటి ప్రతిపాదన కాంగ్రెస్ ముందుకు రాలేదని అన్నారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలోనే మహిళా రిజర్వేషన్లపై స్పష్టతని ఇచ్చామని, కేంద్రాన్ని డిమాండ్ కూడా చేశామని ప్రస్తావించారు. వెస్ట్ బెంగాల్, తమిళనాడు ఎన్నికలు జరుగుతున్న వేళ హఠాత్తుగా మహిళా రిజర్వేషన్ల బిల్లు సవరణ , పునర్విభజన చట్టం సవరణ బిల్లులను తెరపైకి తీసుకువచ్చారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యాక అఖిలపక్ష సమావేశం పెట్టాలని పార్లమెంటులో ప్రతిపక్ష పార్టీలన్నీ కోరాయని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం తమ ప్రయోజనాల కోసం ప్రయత్నం చేస్తుందని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు.

# కాళేశ్వరాన్ని రెండేళ్లుగా ఎందుకు నానబెట్టారు

మొదటిపేజీ తరువాయి

రెండున్నరేళ్లు దారుణంగా వ్యవహరించి పంటలు ఎండబెట్టారని ఆరోపించారు. ఇప్పటికే ఈ న ఇర్ణయం తీసుకుని ఉంటే రైతులకు మేలు జరిగి ఉండేదని అన్నారు. హైదరాబాద్‌లో కవిత మీడియాతో మాట్లాడుతూ..కమీషన్ల కోసమే ఇప్పుడు కాళేశ్వరానికి మరమ్మతులు అంటున్నారని మండిపడ్డారు. మున్సిపల్, అర్బన్ ఫారెస్ట్రీలో తీవ్రమైన అవినీతి జరుగుతోందన్నారు. రియల్ ఎస్టేట్ కోసం ఫ్యూచర్ సిటీ పేరుతో హైదరాబాద్‌కు నష్టం చేయవద్దని కోరారు. అలాగే జీహెచ్ఎంసీలో తీవ్ర అవినీతి జరుగుతోందని కవిత ఆరోపించారు. అనేక గ్రామాలు జీహెచ్ఎంసీ పరిధిలో కలిసినా సరైన అభివృద్ధి జరగడం లేదని విమర్శించారు. హెచ్ఎండీఏ పరిధిలో 35 వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను అమ్మకానికి పెట్టారని తెలిపారు. ఆ మొత్తాన్ని హైదరాబాద్ అభివృద్ధికి ఉపయోగించలేదని కవిత ఆరోపించారు. హెచ్ఎండీఏకు చైర్మన్‌గా, వైస్ చైర్మన్‌గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని గుర్తు చేశారు. 2017 నుంచి 2021 వరకు 480 కోట్ల రూపాయల పనులను నామినేషన్ పద్ధతిలో కాంట్రాక్టులు ఇచ్చారని కవిత తెలిపారు. రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత మరో 1,140 కోట్ల రూపాయలను అదే పద్ధతిలో కాంట్రాక్టులు ఇచ్చారని వెల్లడించారు. ఇది ఆర్థిక శాఖ నిబంధనలకు వ్యతిరేకమని చెప్పుకొచ్చారు. రూ.50 కోట్ల టెండర్ వేస్తే దాదాపు 50 శాతం తిరిగి ప్రభుత్వానికి ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందని.. కానీ నామినేషన్ పద్ధతిలో ఇలాంటి లాభం లేకపోవడం అవినీతికి దారితీస్తోందని ఆరోపించారు. నర్సరీ డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్న 6 వేల మంది స్కిల్డ్ లేబర్‌కు 23,800 రూపాయలు ఇవ్వాల్సి ఉందని కవిత తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో ఒక కంపెనీపై సీఎం రేవంత్ రెడ్డి సిట్ వేయించారని.. తర్వాత ఏమైందో తెలియాలని ప్రశ్నించారు. ఔటర్ రింగ్ రోడ్డులో గత ప్రభుత్వం ఇచ్చిన కాంట్రాక్టును రేవంత్ రెడ్డి సిఎం అయ్యాక కూడా కొనసాగిస్తున్నారని విమర్శించారు. దీనిపై ఆరోపణలు చేసిన రేవంత్ దీనిని ఎలా కొనసాగిస్తారని అన్నారు. ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌పై ముఖ్యమంత్రి దృష్టి పెడుతున్నారని.. సీఎం దగ్గర బ్యాగులు మోసే వ్యక్తి చెప్పినట్టు మాత్రమే పనులు జరుగుతున్నాయని కవిత ఆరోపించారు. జీహెచ్ఎంసీ అంటే గుంపు మేస్త్రి పాలనలో జరుగుతున్న మహా అవినీతి అని వ్యాఖ్యానించారు. అవినీతి కోసమే సీఎం 'ఫ్యూచర్ సిటీ' అంటున్నారని కవిత అన్నారు. నెల 25వ తేదీన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 21 కమిటీలు వేశామని కవిత చెప్పారు. 500 మంది వలంటీర్లు సేవలు అందిస్తారని తెలిపారు. మహిళా బిల్లు అమలు కాకపోవడంతో 12 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలు నష్టపోయారని చెప్పారు. 2027 జనగణన తర్వాత మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తే న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతున్నట్లు చెప్పారు. ధర్మపురి అరవింద్‌లో పురుష అహంకారం కనిపిస్తోందని.. ప్రజలు ఆయన్ను ఎప్పుడో మర్చిపోయారని కవిత వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నాను... ఎవరో చెప్తే పార్టీ పెట్టే స్థాయిలో లేను' అని కవిత స్పష్టం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను కేరళం ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని తాము వీడియో రిలీజ్ చేశామని కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# లెబనాన్‌లపై దాడుల్లో పౌరుల మృతిపై భారత్ ఆందోళన

రెండు వారాల క్రితం భారత్.. శ్రీలంకకు 38 మెట్రిక్ టన్నుల పెట్రోలియం ఉత్పత్తులను సరఫరా చేసినట్లు వెల్లడించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు దేశ ఇంధన భద్రతను పటిష్ఠం చేసేందుకు మంత్రులు గల్ఫ్ దేశాల్లో పర్యటిస్తున్నారని చెప్పారు. విదేశాంగ మంత్రి ప్రస్తుతం మారిషస్‌లో ఉన్నారని, అక్కడి నుంచి 11,12 తేదీల్లో యూఏఈలో పర్యటిస్తారని తెలిపారు. భారత్-యూఏఈ సంబంధాల బలోపేతంపై అక్కడి నాయకులతో చర్చిస్తారని అన్నారు. పెట్రోలియం మంత్రి సైతం ప్రస్తుతం ఖతార్‌లో పర్యటిస్తున్నట్టు చెప్పారు. భారత్‌కు నమ్మకమైన ఇంధన సరఫరాదారుగా ఉన్న ఖతార్ సైతం భారత్‌తో ఇంధన సహకారానికి కట్టుబడి ఉన్నట్టు తెలిపిందని వివరించారు. ప్రస్తుత ఉద్రిక్తతల నేపథ్యంలో అంతర్జాతీయ సముద్ర జలాల్లో చిక్కుకుపోయిన భారత నావికులను సురక్షితంగా స్వదేశానికి తీసుకుని రావడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. దేశంలో ఎల్‌పీజీ, పెట్రోల్ ఇతర ఇంధన నిల్వలకు ఎటువంటి కొరతా లేదని పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ పేర్కొన్నారు. పెట్రోల్ బంకులలో తగినంత నిల్వలు ఉన్నాయని.. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. గృహ వినియోగ ఎల్‌పీజీ సిలిండర్ల సరఫరా సాధారణంగానే ఉందన్నారు. ఇకపోతే లెబనాన్‌పై ఇజ్రాయెల్ జరుపుతున్న వైమానిక దాడులపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ దాడుల్లో పెద్ద సంఖ్యలో పౌరులు మరణించినట్టు వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నట్టు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఉద్రిక్తలు తగ్గించి సంయమనం పాటించాలని కోరింది. అంతర్జాతీయ చట్టాల గౌరవం, పౌరుల రక్షణ అత్యంత ముఖ్యమని స్పష్టం చేసింది. అమెరికా, ఇరాన్ మధ్య రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చినప్పటికీ లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు కొనసాగిస్తోంది. లెబనాన్ ఈ ఒప్పందం పరిధిలోకి రాదని ఇజ్రాయెల్ వాదిస్తోంది. లెబనాన్‌పై దాడులు ఆపకుంటే అమెరికాతో శాంతి చర్చల నుంచి వైదొలుగుతామని ఇరాన్ హెచ్చరిస్తోంది.'లెబనాన్‌పై దాడుల్లో పెద్దసంఖ్యలో పౌరులు మరణించినట్లు వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. యూఎన్ఐఎఫ్ఐఎల్‌కు ట్రూప్ కంట్రిబ్యూటింగ్ దేశంగా లెబన్‌నాన్‌లో శాంతి, భద్రతలకు భారత్ ఎంతో వెచ్చిస్తోంది. జరుగుతున్న పరిణామాలు మాత్రం ఆందోళన కలిగిస్తున్నాయి. పౌరుల రక్షణ, అంతర్జాతీయ చట్టాలు, దేశాల సార్వభౌమాధికారాన్ని గౌరవించాలని కోరుతున్నాం . భారతదేశం ఎప్పుడూ పౌరుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తుంది. లెబనాన్‌లోని భారత పౌరుల భద్రతను అక్కడి ఇండియన్ ఎంబసీ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది' అని విదేశాంగ శాఖ కార్యదర్శి రణ్‌ధీర్ జైశ్వాల్ మీడియా సమావేశంలో తెలిపారు. పశ్చిమాసియాలో పరిస్థితులను జాగ్రత్తగా గమనిస్తున్నామని, గల్ఫ్ ప్రాంతాల్లోని దేశాలతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు సాగిస్తున్నామని జైశ్వాల్ తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

# కాలిన నోట్ల కట్టల వ్యవహారం

లోక్‌సభ స్పీకర్ ఆరోపణలపై దర్యాప్తు చేసేందుకు ముగ్గురు సభ్యులతో కూడిన విచారణ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ ఏర్పాటును జస్టిస్ వర్మ సుప్రీంకోర్టులో సవాలు చేశారు. అయితే, ఆయన పిటిషన్‌ను జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం తోసిపుచ్చింది. అంతకుముందు సుప్రీంకోర్టు అంతర్గత కమిటీ ఇచ్చిన నివేదికను సవాల్ చేసినా ఆయనకు చుక్కెదురైన విషయం తెలిసిందే. దీంతో ఇక లాభం లేదనుకుని ఆయన రాజీనామా చేసినట్లు తెలుస్తోంది.

# అధ్వాన్నంగా ప్రభుత్వ పాఠశాలలు

## - రోజుకో బిడ్డ చనిపోతున్నా చలనం లేదు - కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆర్ఎస్‌పి విమర్శలు

హైదరాబాద్,ఏప్రిల్10 తెలంగాణ వీణ

అసమర్థ కాంగ్రెస్ పాలనలో తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రతి వారం ఒక బిడ్డ చనిపోతుందని బీఆర్ఎస్ నాయకుడు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ ప్రజల ఉసురు తీసుకుంటుందని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రతి వారం ఒక ఆటో డ్రైవర్, ఆరుగురు రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారన్నారు. ప్రతి వారం 17 పాఠశాలలు మూత పడుతున్నాయి. కానీ ప్రతిరోజూ కాంగ్రెస్ పాలకులు రూ.25 కోట్లు వాళ్ల జేబుల్లో వేసుకుంటున్నారని విమర్శించారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి 373 ఎకరాల భూమిని నాదర్‌గుల్‌లో కబ్జా చేశారు. స్థానిక రైతులను ముప్పు తిప్పలు పెడుతున్నారు. అందుకే ప్రజలందరు మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. అవినీతి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పి బీఆర్ఎస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు.

# సుప్రీం కోర్టు తీర్పును ధిక్కరిస్తూ జడ్‌పీహెచ్‌ఎస్ కూల్చివేతపై ఆగ్రహం



సంగారెడ్డి జిల్లా తెలంగాణ వీణా

పటాన్‌చెరు సుప్రీం కోర్టు తుది తీర్పును బేఖాతరు చేస్తూ పటాన్‌చెరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీ హెచ్ఎస్) భవనాలను అర్ధరాత్రి వేళ కూల్చివేయడం విడ్డూరంగా ఉందని టెలికం బోర్డు సభ్యుడు బైండ్ల కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం పటాన్‌చెరులో జడ్‌పీహెచ్‌ఎస్ పాఠశాలలో 1995 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల చరిత్ర కలిగిన పాఠశాల ఆస్తులను దొంగచాటుగా ధ్వంసం చేయడం ప్రజాస్వామ్యంపై దాడి అని విమర్శించారు. సర్వే నంబర్ 428లోని ఈ భూమిపై హక్కు లేదని హైకోర్టు, జిల్లా కోర్టులు, సుప్రీం కోర్టు వరకు స్పష్టమైన తీర్పులు ఇచ్చాయని గుర్తు చేశారు. 1990లో హైకోర్టు, 1994 మరియు 2005లో జిల్లా కోర్టులు, 2014 ఫిబ్రవరి 6న సుప్రీం కోర్టు వాదుల పిటిషన్‌ను కొట్టివేస్తూ ఈ భూమి ప్రభుత్వానికి చెందిందని తేల్చినట్లు పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో భూకబ్జాదారులు చట్టాన్ని లెక్కచేయకుండా పాఠశాల భవనాలను కూల్చివేయడం తీవ్రంగా ఖండించదగ్గ విషయమన్నారు. ఈ పాఠశాలలో చదువుకున్న అనేక మంది ప్రజా ప్రతినిధులు, అధికారులు ఉన్నారని, అలాంటి విద్యాసంస్థను కాపాడుకోవడం సమాజ బాధ్యత అని చెప్పారు. ఇది కేవలం భవనం కూల్చివేత కాదని, గ్రామ పిల్లల భవిష్యత్తుపై దాడి అని ఆవేదన వ్యక్తం చేశారు.

**ఈ సందర్భంగా ఆయన డిమాండ్లు:**

ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలికూల్చివేసిన ప్రహరీ గోడను తిరిగి నిర్మించాలిపాఠశాల స్థలానికి పూర్తి రక్షణ కల్పించాలి ప్రభుత్వ విద్యాసంస్థల భూములు సమాజ ఆస్తి కావడంతో వాటి రక్షణకు పటాన్‌చెరు ప్రజలంతా ముందుకు రావాలని 1995 బ్యాచ్ పూర్వ విద్యార్థులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, స్థానికులు, విద్యాభిమానులు పాల్గొన్నారు.

# రాబోయే కార్పొరేషన్ ఎన్నికలలో బలమైన డివిజన్లలో పోటీకి సిద్ధం అంటున్న సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు మహమ్మద్ సలాం







తెలంగాణ వీణ// ఖమ్మం బ్యూరో

ఖమ్మం:- స్థానిక త్రీ టౌన్ ప్రాంతంలో 29,30,వ డివిజన్లలో సీపీఐ విశ్రుత పర్యటనలో భాగంగా సీపీఐ రాష్ట్రసమితి సభ్యులు మహమ్మద్ సలాం మాట్లాడుతూ ఏ ప్రభుత్వం వచ్చినా త్రీ టౌన్ ప్రాంతాన్ని మెరుగు పరచలేక పోయాయని, పువ్వాడ నాగేశ్వర్రావు శాసన సభ్యులుగా ఉన్న కాలంలో ఫిల్టర్ బెడ్ ఏర్పాటు చేయడంతో పాటు ఆనాడు వాడ వాడలా చేతి పంపులను వేయించి ప్రజలకు మంచి నీటి ఇబ్బంది లేకుండా చేశారు. కానీ ఇప్పటి పరిస్థితులు చూస్తుంటే ఒక రోజు వస్తే మూడో రోజు పంపు వస్తుందో రాదో తెలియని పరిస్థితి అనేక సందర్భాల్లో త్రీటౌన్ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక నిధులని కేటాయించి ఆ ప్రాంత అభివృద్ధికి పాటుపడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, త్రీ టౌన్ ప్రాంతంలో బలమైన డివిజన్లలో సీపీఐ పోటీకి సిద్ధం గా ఉన్నదని ప్రజల అభిప్రాయం మేరకు 29,30 డివిజన్ లలో పర్యటిస్తున్నామని సలాం అన్నారు. త్రీ టౌన్ ప్రాంత అభివృద్ధి కొరకు సీపీఐ అనేక పోరాటాలు చేసింది చేస్తూనే ఉంటుంది అని ప్రజలు కొని ఆడారు, సీపీఐ త్రీ టౌన్ కార్యదర్శి నూనె శశిధర్ మాట్లాడుతూ త్రీ టౌన్ ప్రాంతం వెనుకబడటానికి గల కారణం ఈ పాలక వర్గాలదేనని, నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం కాలవ ఒడ్డు శివాలయం నుంచి గ్రేయిన్ మార్కెట్ రోడ్ ని పెంచడం కోసం అనేక సార్లు మార్కింగ్ చేశారు ఈ ప్రజా ప్రతి నిధులకి దమ్ము లేక చేయలేకపోయారని కమ్యూనిజం బలో పేతమైతే భూర్జువా విధానాలు చెల్లవని కమ్యూనిస్టు పార్టీ సీపీఐ త్రీ టౌన్ ప్రాంతంలో మరో చరిత్ర లిఖిస్తుందని శశిధర్ అన్నారు ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ జిల్లా సహా కార్యదర్శి భూక్యా రవీందర్, 32వ డివిజన్ కార్యదర్శి డోనవాన్ సురేష్, లింగయ్య, బేబీ, లావణ్య, వీరమ్మ, లక్ష్మి, సాగర్, పద్మ తదితరులు పాల్గొన్నారు..

# ముదిరాజ్ నేతల అరెస్ట్
## : గాంధీభవన్ ముట్టడికి యత్నం




జహీరాబాద్ , ఏప్రిల్ 10 (తెలంగాణ వీణ)

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా ముదిరాజ్ వర్గానికి న్యాయం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ముదిరాజ్ చైతన్య వేదిక మండిపడింది. ముదిరాజ్ హక్కుల సాధన కోసం నిర్వహించిన 'హలో ముదిరాజ్ చలో గాంధీభవన్ ముట్టడి' కార్యక్రమం ఉద్రిక్తతకు దారి తీసింది. గాంధీభవన్‌ను ముట్టడించేందుకు ప్రయత్నించిన ముదిరాజ్ నాయకులను పోలీసులు ముందస్తు జాగ్రత్తగా అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా జహీరాబాద్ తాలూకా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పెద్దోడి శంకర్ ముదిరాజ్, పట్టణ అధ్యక్షుడు రమేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి మహేష్ ముదిరాజ్‌లను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ముదిరాజ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సంబంధించిన అరెస్టులు చోటుచేసుకున్నాయి. ప్రజాప్రతినిధులపై ఉన్న ఆరోపణలపై ప్రభుత్వం స్పందించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పెద్దోడి శంకర్ ముదిరాజ్ మాట్లాడుతూ, ముదిరాజ్ హక్కుల కోసం జరుగుతున్న ఈ ఉద్యమంలో ఇతర బీసీ, బహుజన సంఘాలు కూడా పాల్గొంటున్నాయని తెలిపారు. ఈ పోరాటం ముదిరాజ్ సమాజ భవిష్యత్తుకు కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిపిఐ నాయకుడిని పరామర్శించిన - మంత్రి పొంగులేటి



తెలంగాణ వీణ ఖమ్మం బ్యూరో

నేలకొండపల్లి మండలం లోని భైరవునిపల్లి గ్రామానికి చెందిన సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు సతీమణి సీతమ్మ ఇటీవల మరణించారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం సీతారాములు నివాసానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. మండల పర్యటనలో ఉన్న మంత్రి, బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. సీతమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపుసల సీతారాములు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి బాలిన కృష్ణంరాజు, సహాయ కార్యదర్శి భద్రజీ వెంకటేశ్వరరావు, బాలేబోయిన వేంకటేశ్వర్లు, ఆలేటి ఉమామహేష్, కనకబండి రామయ్య పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ఈతకు వెళ్లిన విద్యార్థి సాగర్ కాలవలో గల్లంతు

తెలంగాణ వీణ //ఖమ్మం రూరల్

ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలో మద్దులపల్లి ఎన్ఎస్పి కాలువలో పడి విద్యార్థి గల్లంతు పుట్ట బంతి రామకృష్ణ తన తోటి స్నేహితులతో వరుణ్ సందేశ్, ఉమేష్, బాలాజీ, వరుణ్ మద్దులపల్లి ఎన్ఎస్పి కాలుకి ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు ఈత రకపోవడంతో నీటిలో గల్లంతయ్యాడు విషయం తెలుసుకున్న పలువురు స్థానికులు ఎన్ఎస్పి కాలవ సమీపంలో గాలింపు చర్యలు ప్రారంభించారు వివరాలకు వెళితే ఎదులాపురం మున్సిపాలిటీ 32వ కు సంబంధించిన స్థానికుడు పుట్ట బంతి నాగయ్య రెండో కుమారుడు రామకృష్ణ వయస్సు 15 గుర్తించడం జరిగింది రామకృష్ణ పదో తరగతి ఎగ్జామ్ రాస్తూ ఉండంగా ఇలాంటి ప్రమాదం జరిగింది ఈ విషయం తెలుసుకున్న పలువురు స్థానికులు ఘటన స్థలానికి కాలవద్దకు చేరుకున్నారు తల్లి ఏడుస్తుండగా స్థానికులు అందరూ ఓదార్చారు
ి7:34ాపీ, 4/10/2026ి +91 98665 63508: జుఅస

# అంగనివాడి కేంద్రాలలో నీటికోరత పటించుకోని అధికారులు

## ప్రజా ప్రభుత్వంలో- పసి పిల్లలకు నీరు లేకపాయే

## మిషన్ భగీరథ నల్లాల ను ఏర్పాటు చేయాలి

తెలంగాణ వీణ //ఖమ్మం రూరల్

ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలో 31 వ వార్డ్ పరిధిలో రెండు అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి మొదటఅంగవాడికేద్రం 1 లో 30 మంది పిల్లలు ఉన్నారు, అంగనవాడికేంద్రం 2 లో 22 మంది ఉన్నారు ఈ అంగన్వాడి కేంద్రంలో సుమారు 52 మంది చిన్న పిల్లలుఉన్నారు నీటి సమస్యతో ఇబ్బందులు గురవుతున్నారు గతంలో వేసిన బోరు పంపు పాడవటం వల్ల చిన్న పిల్లలకు నీటి కొరతగా మారింది అంగన్వాడీ కేంద్రంలో ఉన్న పాడైపోయినాబోర్ పంఫ్ ను మరమ్మత్తు చేయించి చిన్న పిల్లల కు నీటి సమస్య ను తీర్చాలని మున్సిపాలిటీ అధికారులకు పలుమార్లు దరఖాస్తుల ఇచ్చి విన్నవించిన కానీ పట్టించుకోవడం లేదు మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి అంగన్వాడి1, అంగన్వాడి 2 లలో మేషన్ భగీరదా నల్లాలను ఏర్పాటు చేసి చిన్న పిల్లల నీటి అవసరాలు తీర్చాలని మున్సిపాలిటీ అధికారులు ఇకనైనా స్పందించాలని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు









తెలంగాణవీణ
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్నీ జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9395599999

## ఎల్ ఓ సి మరియు ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్





తెలంగాణ వీణ

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎన్ ఎల్ బి నగర్ కి చెందిన కిషోర్ కుమార్ రెండు లక్షల యాభైవేల ఎల్ఓసి తో పాటు అనారోగ్యం కారణంగా చికిత్స చేయించుకున్న యాస్మిన్ బేగం,వక్క సునీత, అడక్కని సోని, జెషిత రెండు లక్షల రూపాయల సీఎంఆర్ చెక్కులను మొత్తంగా నాలుగు లక్షల యాభైవేల (4.50) రూపాయలు విలువైన సిఎంఆర్ ఎఫ్ చెక్కులను ఈరోజు లిమేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ కూన శ్రీనివాస్ గౌడ్ పంపిణీ చేశారు...ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి లిజవీ=ఖీరి అనేది మధ్యతరగతి నిరుపేద ప్రజలకు ఆర్థిక అవసరాన్ని తీర్చే ఒక గొప్ప కార్యక్రమం అని తెలియజేశారు, నియోజకవర్గం పరిధిలో నిరుపేదలు అనారోగ్యం బారిన పడి చికిత్స చేయించుకున్నట్లయితే వాటికి సంబంధించిన రసీదులను తమ కార్యాలయంలో అందజేసి ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ప్రజాపాలన సంక్షేమ పథకాలు అర్హులందరికీ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు, ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ధన్యవాదాలు తెలియజేశారు...ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# నెలాఖరుకు 10 వేల ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశానికి సిద్ధం చేయాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి- వేగంగా నిర్మాణ పనులు జరిగేలా చర్యలు చేపట్టాలి

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

తెలంగాణ వీణ //ఖమ్మం బ్యూరో





జిల్లాలో నెలాఖరుకు 10 వేల ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని, ఈ దిశగా ప్రణాళికాబద్ధ కార్యాచరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి, ఎంపిడిఓ లు, తహశీల్దార్లు, హౌజింగ్ అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 10 వేల ఇండ్లు గృహప్రవేశాలకు లక్ష్యంగా కార్యాచరణ చేసినట్లు తెలిపారు. అధికారులు లబ్ధిదారులకు అన్నివిధాల సహాయ సహకారాలు అందించి, లక్ష్యసాధనకు చర్యలు చేపట్టాలన్నారు.జిల్లాలో 9199 ఇందిరమ్మ ఇండ్లు స్లాబ్ లు వేసినట్లు, 2018 ఫీనిషింగ్ పూర్తయినట్లు కలెక్టర్ అన్నారు. ఇట్టి ఇందిరమ్మ ఇండ్లలో 10 ఏప్రిల్ నాటికి 1439 ఇండ్లు, 17 ఏప్రిల్ నాటికి 2794 ఇండ్లు, 24 ఏప్రిల్ నాటికి 2794 ఇండ్లు, 30 ఏప్రిల్ నాటికి మిగిలిన 2973 ఇండ్లు గృహ ప్రవేశాలకు పకడ్బందీ కార్యాచరణ చేయాలన్నారు. జిల్లాలో మొదటి విడతగా 16497 ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేసినట్లు కలెక్టర్ అన్నారు. ఇందులో 1912 ఇండ్ల నిర్మాణం ఇంకనూ ప్రారంభించలేదని, 2520 ఇండ్ల నిర్మాణాలు పూర్తయి, గృహ ప్రవేశాలు జరగగా, మిగతా ఇండ్లు వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు.వెలుగుమట్లలో మంజూరు చేసిన 311, వివిధ మండలాల్లో మంజూరు చేసిన 101 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు యుద్ధప్రాతిపదికన ప్రారంభించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. లబ్ధిదారులకు కావాల్సిన అన్ని సహాయ సహకారాలు అందించాలని, క్షేత్ర అధికారులు క్రియాశీలకంగా ఉంటూ, పనుల్లో రోజువారీ ప్రగతి ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు నిరంతర సమీక్షలు చేస్తూ, పనుల పురోగతిపై పర్యవేక్షణ చేయాలన్నారు.ఈ సమీక్ష లో హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, జిల్లాలోని ఎంపిడిఓ లు, తహశీల్దార్లు, హౌజింగ్ ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వివాదంలో మోనాలిసా పెళ్లి

### పెళ్లినాటికి ఆమె మైనర్ అని గుర్తింపు- భర్తపై ఫోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు

లక్నో,ఏప్రిల్10(తెలంగాణ వీణ ):

కుంభమేళాలో ఒక్క ఫోటోతో రాత్రికి రాత్రే సోషల్ మీడియా స్టార్‌గా మారిన గిరిజన యువతి మోనాలిసా ఇప్పుడు తీవ్ర వివాదంలో చిక్కుకుంది. ఆమె ప్రేమ వివాహం చట్టపరమైన సమస్యల్లో పడడంతో చర్చనీయాంశంగా మారింది. సోషల్ మీడియాలో వైరల్ అయిన మోనాలిసా, అనంతరం ఫర్మన్ ఖాన్ అనే వ్యక్తిని ప్రేమించి వివాహం చేసుకుంది. అయితే ఈ పెళ్లి చట్టబద్ధతపై అనుమానాలు వ్యక్తమవడంతో విచారణ ప్రారంభమైంది.జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ రంగంలోకి దిగి దర్యాప్తు చేపట్టగా, అసలు విషయం మోనాలిసా మైనర్ అని తేలింది. మహేశ్వర్ ప్రభుత్వ ఆసుపత్రి రికార్డుల ప్రకారం మోనాలిసా 2009 డిసెంబర్ 30న జన్మించినట్లు తేలింది. అంటే 2026 మార్చిలో వివాహం జరిగే సమయానికి ఆమె వయస్సు కేవలం 16 సంవత్సరాలు మాత్రమే. వివాహానికి కనీస వయస్సు లేకపోవడంతో, ఆమె భర్తపై పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులో మరో సంచలన అంశం కూడా బయటపడింది. పెళ్లి జరిపించేందుకు మోనాలిసా పుట్టిన తేదీని మారుస్తూ నకిలీ ధృవీకరణ పత్రాలు సృష్టించినట్లు దర్యాప్తులో తేలింది. 2008లో పుట్టినట్లు చూపిస్తూ తప్పుడు సర్టిఫికెట్ల ఆధారంగా కేరళలోని ఆలయంలో వివాహం నిర్వహించినట్లు అధికారులు గుర్తించారు.ఈ వ్యవహారంలో కొన్ని సంస్థల ప్రమేయం ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇది సాధారణ ప్రేమ వివాహం కాదని, ముందస్తుగా ప్రణాళికాబద్ధంగా చేసిన చర్యగా అధికారులు పరిశీలిస్తున్నారు. కేరళ నుంచి మధ్యప్రదేశ్ వరకు విస్తరించిన ఈ కేసును విచారణ బృందం కేవలం 72 గంటల్లోనే కీలకంగా ఛేదించింది. మహేశ్వర్ మున్సిపల్ అధికారులు ఇచ్చిన పాత జనన ధృవీకరణ పత్రాన్ని రద్దు చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. మోనాలిసా తల్లిదండ్రులు సమర్పించిన కుల ధృవీకరణ పత్రాల ద్వారా ఆమె షెడ్యూల్డ్ తెగకు చెందిన మైనర్ బాలిక అని కూడా నిర్ధారితమైంది. మైనర్ బాలికని వివాహం చేసుకున్నందుకు ఫర్మన్ ఖాన్ ప్రస్తుతం తీవ్రమైన చట్టపరమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నాడు. పోక్సో చట్టం కింద కేసు నమోదు కావడంతో అతనిపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది.



## గోపవరం గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

## ప్రారంభించిన సర్పంచ్ అబ్బూరి నరహరి(హరిబాబు)

తెలంగాణ వీణ//ఖమ్మం బ్యూరో

కొణిజర్ల మండలం గోపవరం గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ అబ్బూరి నరహరి (హరిబాబు)ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో రైతులు పండించిన మొక్కజొన్న పంటకు గిట్టుబాటు ధరను కల్పించి రైతును రారాజు చేయాలని ఉద్దేశంతో రైతు పండించిన మొక్కజొన్న పంటకు మద్దతు ధర నిర్ణయించి నేరుగా ప్రభుత్వమే రైతుల దగ్గర నుండి పంటను కొనుగోలు చేసి రైతుకు మద్దతు ధర 2400 రూపాయల గిట్టుబాటు ధర కనిపిస్తుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగపర్చుకోవాలని ఆయన రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బంటు శీను, హమాలి వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ గుజ్జు శివకృష్ణ ,మంగ అంజయ్య ,అబ్బూరి సైదయ్య, పిట్టల నరసింహా , మరియు రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# నేడు లేదా రేపు ఇంటర్ ఫలితాలు

హైదరాబాద్,ఏప్రిల్10(తెలంగాణ వీణ ):

తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాల విడుదలపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడనుంది. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం, రాష్ట్ర విద్యాశాఖ ఏప్రిల్ 12న ఆదివారం ఫలితాలను వెల్లడించేందుకు రంగం సిద్ధం చేసినప్పటికీ, పలు జాతీయ స్థాయి నివేదికల ప్రకారం ఒక రోజు ముందే అంటే ఏప్రిల్ 11న శనివారం కూడా ఫలితాలు వచ్చే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. ఈ ఏడాది ఫిబ్రవరి 26 నుంచి మార్చి 18 వరకు జరిగిన వార్షిక పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 9.9 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. ప్రథమ , ద్వితీయ సంవత్సరాల ఫలితాలను ఒకేసారి విడుదల చేసేందుకు బోర్డు అన్ని కసరత్తులు పూర్తి చేసింది. విద్యార్థులు తమ ఫలితాలను విడుదలైన వెంటనే అధికారిక వెబ్‌సైట్లలో హాల్ టికెట్ నంబర్‌ను నమోదు చేసి మార్కుల మెమోను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

## తదుపరి డిజిపిగా సివి ఆనంద్ ?

### ప్రభుత్వ పరిశీలనలో ఆయన పేరు

హైదరాబాద్,ఏప్రిల్10(తెలంగాణ వీణ ):



తెలంగాణ రాష్ట్రానికి కొత్త పోలీస్ బాస్ నియామక పక్రియ తుది దశకు చేరుకుంది. 1991వ బ్యాచ్‌కు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారి సి.వి. ఆనంద్ తెలంగాణ రాష్ట్ర తదుపరి పూర్తిస్థాయి డీజీపీగా బాధ్యతలు చేపట్టే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని సమాచారం. ప్రస్తుతం రాష్ట్రంలో ఇన్-చార్జ్ డీజీపీగా కొనసాగుతున్న బి. శివధర్ రెడ్డి ఈ నెల 31న పదవీ విరమణ చేయనుం డటంతో, ఆ స్థానంలో శాశ్వత ప్రాతిపదికన కొత్త అధికారిని నియమించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ నియామకం కోసం రాష్ట్రం పంపిన ఐదుగురు అధికారుల జాబితాను పరిశీలించిన యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ , ముగ్గురు అధికారులతో కూడిన ప్యానెల్‌ను రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఆ జాబితాలో సి.వి. ఆనంద్‌తో పాటు కేంద్ర ఇంటలిజెన్స్ బ్యూరో స్పెషల్ డైరెక్టర్‌గా ఉన్న వినాయక ప్రభాకర్ ఆప్టే , తెలంగాణ జైళ్ల శాఖ డీజీగా ఉన్న సౌమ్య మిశ్రాల పేర్లు ఉన్నాయి. అయితే, ప్రస్తుత డీజీపీ శివధర్ రెడ్డి పేరు ఈ సిఫార్సు జాబితాలో లేకపోవడంతో ఆయన పదవీ విరమణ అనివార్యం కాగా, సీనియారిటీ , రాష్ట్రంలో సుదీర్ఘ కాలం వివిధ హోదాల్లో పనిచేసిన అనుభవం దృష్ట్యా సి.వి. ఆనంద్ పేరుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. గతంలో రెండుసార్లు డీజీపీ పదవికి ఆయన పేరు పరిశీలనలోకి వచ్చినప్పటికీ సాంకేతిక కారణాల వల్ల అవకాశం దక్కలేదు, కానీ ఈసారి సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం శాశ్వత ప్రాతిపదికన ఆయన నియమితులయ్యే అవకాశం ఉంది. ఈ నియామకానికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులు ఈ నెల 14వ తేదీ తర్వాత వెలువడే సూచనలు కనిపిస్తున్నాయి. ఒకవేళ సి.వి. ఆనంద్ బాధ్యతలు చేపడితే, ఆయన పదవీ కాలం 2028 మే వరకు ఉంటుంది. మరోవైపు, మహిళా అధికారులకు కూడా ప్రాధాన్యత ఇస్తూ హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఒక మహిళా డీజీ స్థాయి అధికారిని నియమించాలని ప్రభుత్వం యోచిస్తోంది. హైకోర్టు ఆదేశాల ప్రకారం ఏప్రిల్ 13 నాటికి డీజీపీ నియామకంపై తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉండటంతో, త్వరలోనే రాష్ట్ర పోలీస్ శాఖలో ఈ కీలక మార్పు చోటుచేసుకోనుంది.

8328209811

## ఖమ్మం జిల్లా కమ్యూనిస్ట్ దిగ్గజం కామ్రేడ్ అమరజీవి రజబ్ అలీ స్ఫూర్తితో

# బలమైన ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలి

**సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం.హేమంతరావు పిలుపు**

**నీతి నిజాయితీకి నిరాడంబర జీవితానికి నిలువెత్తు నిదర్శనం రజబ్ అలీ ఆశయాలకు పునరంకితం అవుతూ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలి**

**సీపీఐ జిల్లా కార్యదర్శి దండి. సురేష్ పిలుపు**

**పాపటపల్లి, చిమ్మపూడి గ్రామాలలో జరిగిన రజబ్ అలీ 30 వ వర్ధంతి సభలో పిలుపు**

తెలంగాణ వీణ //ఖమ్మం బ్యూరో

ఖమ్మం:-రఘునాదపాలెం మండలం వ్యాప్తంగా, జిల్లాలో ఘనంగా జరిగిన సీపీఐ పార్టీ జిల్లా నిర్మాతల్లో ప్రముఖులు కామ్రేడ్ రజబ్ అలీ గారి 30వ వర్ధంతి వేడుకలు.ఖమ్మం జిల్లా కమ్యూనిస్ట్ దిగ్గజం కామ్రేడ్ రజబ్ అలీ పోరాట స్ఫూర్తితో బలమైన ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలనీ,నీతి నిజాయితీకి నిరాడంబర జీవితానికి నిలువెత్తు నిదర్శనం రజబ్ అలీ ఆశయాలకు పునరంకితం అవుతూ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలనీ సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం. హేమంతరావు,జిల్లా కార్యదర్శి దండి.సురేష్ లు పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్ట్ పార్టీ జిల్లా నిర్మాతల్లో ప్రముఖులు మాజీ శాసన సభ్యులు కామ్రేడ్ రజబ్ అలీ గారి 30వ వర్ధంతి సందర్భంగా స్థానిక మండలంలోని పాపటపల్లి,చిమ్మపూడి,కోయచలక,పంగిడి, ఈర్లపూడి,పుటానీ తండా గ్రామాలలో రజబ్ అలీ గారి విగ్రహాలకు,చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా పాపటపల్లి,చిమ్మపూడి గ్రామాలలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు చింతల.రమేష్ అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో వారు ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడుతూ రజబ్ అలీ గారు ఖమ్మం నుండి ఒకసారి, సుజాత నగర్ నుండి నాలుగు సార్లు వరుసగా యం.ఎల్.ఏ అయిన కనీసం



ఉండడానికి ఇల్లు కూడా కట్టుకోవాలనీ కానీ,ఆస్తులు సంపాదించుకోవాలని కానీ చూడకుండా అనునిత్యం పేదల పెన్నిధిగా పేరొందిన మహా నాయకుడు అన్ని, ఈ ప్రాంతాలల్లో పేదలకు లక్షల ఎకరాల భూములను, ఇళ్ల స్థలాలను పంచిన ఘనత రజబ్ అలీ గారికే దక్కుతుందని వారు తెలిపారు.జిల్లాలో కమ్యూనిస్ట్ పార్టీ ఉద్యమ నిర్మాణంలో అనేక ఆటంకాలు, ఆటుపోట్లు,నిర్బంధాలు,దాడులు,జైలు జీవితాలు ఎదురైన మొక్కవోని దీక్షతో ఒక వైపు పార్టీని, ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకున్నాడని,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా సుపరిపాలన అందించాడనీ, ఆయన స్ఫూర్తితో ప్రజా పోరాటాలను ఉదృతం చేసి జిల్లాలో కమ్యూనిస్ట్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలనీ కార్యకర్తలకు



వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి జమ్మూల.జితేందర్ రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు షేక్.జానిమియా,ఏపూరి.లతాదేవి,జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల.మల్లేష్,పోటు.కళావతి,తాటి.వెంకటేశ్వర్లు,మండల కార్యదర్శి శాఖమూరి.శ్రీనివాసరావు,చిమ్మపూడి,కోయ చలక గ్రామాల సర్పంచ్,ఉప సర్పంచ్ లు కోటేరు.నర్సిరెడ్డి, జూల.వెంకటేశ్వర్లు, బలుసుపాటి.శషయ్య,మద్దంశెట్టి.హనుమంతరావు, సీపీఐ మండల,గ్రామాల నాయకులు ప్రొద్దుటూరు.వెంకటరెడ్డి,వడ్డే.జగనాదరెడ్డి, రజబ్ అలీ గారి కుటుంబ సభ్యులు యం.డి.ఖాజాబీ,మహబూబి,గౌషాబేగం,సలిమా,బానోతు.నాగేశ్వరరావు,ఉషబాబు,కృష్ణారావు,మధు, వంకాయలపాటి.వేణు,గాడిచర్ల.సత్యనారాయణ,మోహన్రావు,విష్ణుమూర్తి,పావురాల. వెంకన్న, వివిధ పార్టీలకు చెందిన నాయకులు బోయినపల్లి.లక్ష్మణ్ గౌడ్,జోనేబోయిన.పాపయ్యా,ప్రొద్దుటూరు. కోటిరెడ్డి,దొంతు.సత్యనారాయణ,పద్మనాభం,యండపల్లి.నర్సయ్యా, చెరుకూరి.రామారావు,నాగండ్లభద్రయ్యా,పొనగంటి.రామచంద్రయ్య,అప్పని.శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభోత్సవానికి రెడీ అవుతున్న భోగాపురం

**జూలైలో ప్రారంభోత్సవానికి తేదీలు ఖరారు**

**జూలై 5వ తేదీ లేదా 8వ తేదీన డేట్లు ఫిక్స్ చేసిన ప్రభుత్వం**

**ప్రారంభోత్సవానికి ప్రధాని మోడీకి ఆహ్వానం**

విశాఖపట్నం,ఏప్రిల్10(తెలంగాణ వీణ ):

ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల, ఏపీ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. జూలై మొదటి వారంలో ఈ విమానాశ్రయం ప్రారంభం కానుండటంతో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారిపోనున్నాయి. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులు తుది దశకు చేరుకున్నాయి. జూలై 5వ తేదీ లేదా 8వ తేదీన ఈ విమానాశ్రయాన్ని ప్రారంభించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయించారు. ఈ విమానాశ్రయ ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఇప్పటికే ఆహ్వానం పంపారు. మోదీ షెడ్యూల్ ఆధారంగా జూలై 5వ తేదీ లేదా 8వ తేదీల్లో ఒకటి ఖరారు కానుంది. జూన్ 30వ తేదీ కల్లా మిగిలిన అన్ని పనులను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం అదనపు సిబ్బందిని మోహరించి రాత్రింబవళ్లు పనులు కొనసాగిస్తున్నారు. అంతర్జాతీయ విమానాల రాకపోకల కోసం అవసరమైన ఇమ్మిగ్రేషన్ స్టేటస్ నోటిఫికేషన్‌ను త్వరగా పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఈ విమానాశ్రయాన్ని కస్టమ్స్ ఎయిర్‌పోర్ట్‌గా కేంద్రం నోటిఫై చేసింది.విమానాశ్రయానికి వెళ్లే ప్రయాణికులకు ట్రాఫిక్ కష్టాలు లేకుండా ప్రభుత్వం భారీ ప్రణాళికలు సిద్ధం చేసింది. విశాఖపట్నం నుంచి భోగాపురం వెళ్లే మార్గంలో అత్యంత రద్దీగా ఉండే ఆనందపురం జంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి ఫ్లై ఓవర్ అలైన్‌మెంట్‌ను ఖరారు చేశారు. దీనికి సంబంధించిన డీపీఆర్ 45 రోజుల్లో సిద్ధం కానుంది.భోగాపురం వరకు మెట్రో సౌకర్యాన్ని కల్పించేందుకు సంస్థ సవరించిన డీపీఆర్‌ను సిద్ధం చేస్తోంది. ఇది డబుల్ డెక్కర్ మోడల్‌లో ఉండబోతోంది (కింద రోడ్డు, పైన మెట్రో). విశాఖ స్టీల్ ప్లాంట్ నుంచి భోగాపురం వరకు ఈ కారిడార్ విస్తరించనుంది. రోడ్ నంబర్ 12, 14 పనుల కోసం అటవీ, రక్షణ శాఖల అనుమతులను వేగవంతం చేశారు. తీర ప్రాంతం వెంట విశాఖను భోగాపురంతో కలిపే ప్రత్యేక కోస్టల్ కారిడార్ పనులు కూడా ఊపందుకున్నాయి. భోగాపురం ఎయిరోసిటీ, ఐటీ హబ్స్, లాజిస్టిక్ పార్కుల వల్ల ఈ ప్రాంతంలో వేలాది మందికి ఉపాధి లభించనుంది.అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఈ విమానాశ్రయం వల్ల ఉత్తరాంధ్రలోని పర్యాటక ప్రాంతాలకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుంది.ఫార్మా, మత్స్య పరిశ్రమల ఎగుమతులకు ఈ విమానాశ్రయం కేంద్ర బిందువుగా మారనుంది.భోగాపురం ఎయిర్ పోర్టు, మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్టు త్వరలో పూర్తవుతాయని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. కేందప్రభుత్వ సహకారంతో ఏపీ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు జూలై మొదటి వారంలో ప్రారంభించాటానికి చర్యలు చేపట్టామని తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రాంతానికి ఇదో మైలు రాయని ఉద్ఘాటించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేతుల మీదుగా భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభించటానికి ప్రయత్నిస్తున్నామని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# జిల్లా మీడియా అక్రిడియేషన్ కమిటీ సభ్యునిగా జర్నలిస్టు ఎం.ఏ. వసీమ్

తెలంగాణ వీణ న్యూస్, నిర్మల్ బ్యూరో, ఏప్రిల్ 10.

సీనియర్ జర్నలిస్టు ఎం.ఏ. వసీమ్ జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ, నిర్మల్ సభ్యునిగా నియమితులయ్యారు. నిర్మల్ జిల్లా కలెక్టర్ గారు ఆయన పేరును ఉర్దూ మీడియా ప్రతినిధిగా ప్రతిపాదించారు .సమాచార మరియు ప్రజా సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాల మీడియా అక్రెడిటేషన్ కమిటీలను ఆమోదించి క్లియర్ చేశారు.ఎం.ఏ. వసీమ్ సీనియర్ జర్నలిస్టు. 1999 నుండి ఇప్పటి వరకు ఎటువంటి విరామం లేకుండా అక్రెడిటేషన్ పొందుతూ వస్తున్నారు. ఆయన హమారా అవామ్, మున్సిఫ్, సాజ్-ఎ-డెక్కన్, ఎతెమాద్, రాష్ట్రీయ సహారా వంటి పత్రికల్లో స్టాఫ్ రిపోర్టర్‌గా పనిచేశారు. ప్రస్తుతం ఆయన "ఆదాబ్ తెలంగాణ"లో పనిచేస్తున్నారు.అలాగే ఆయన పలు సంస్థలతో అనుబంధంగా ఉన్నారు.తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆయన పేరును నిర్మల్ జిల్లా కలెక్టర్ గారికి ప్రతిపాదించింది.ఆయన నియామకం ఆమోదం పొందిన తర్వాత జిల్లా జర్నలిస్టులు ఆనందం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు.తన నియామకానికి ఆమోదం లభించిన అనంతరం ఎం.ఏ. వసీమ్ టీయూడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీకి, ముఖ్యంగా రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ఏ. మాజిద్ గారికి, ప్రధాన కార్యదర్శి ఘౌస్ మొహియుద్దీన్ గారికి, అలాగే నిర్మల్ జిల్లా టియుడబ్ల్యూజెఎఫ్ కమిటీకి, ప్రత్యేక కమిషనర్ ఐ అండ్ పీఆర్ మేడం సి.హెచ్. ప్రియాంక గారికి, నిర్మల్ జిల్లా కలెక్టర్ మేడం అభిలాష అభినవ్ గారికి మరియు జిల్లా సమాచార మరియు ప్రజా సంబంధాల అధికారి విష్ణువర్ధన్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# 20న జగిత్యాలలో భారీ బహిరంగ సభ

**ముఖ్య అతిథిగా హాజరు కానున్న కెసిఆర్**

**కెసిఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పకోనున్న జీవన్**

**మాజీమంత్రులు కొప్పల, ఎల్. రమణల వెల్లడి**

గజ్వేల్,ఏప్రిల్10(తెలంగాణ వీణ ):

కాంగ్రెస్‌ను వీడిన టి.జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరడం ఖాయమైంది. శుక్రవారం ఎర్రవల్లిలో గులాబీ అధినేత కేసీఆర్ ను కలిసిని జీవన్ రెడ్డి ఏప్రిల్ 20వ తేదీన పార్టీ తీర్థం పుచ్చుకోనున్నారు. కేసీఆర్ సమక్షంలో ఆయన గులాబీ కండువా కప్పుకోనున్నారు. జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరుతున్నందున జగిత్యాలలో తమ ప్రాబల్యాన్ని చాటేందుకు భారీ బహిరంగ సభ నిర్వహించాలని పార్టీ భావిస్తోంది. ఈ సమావేశానికి ప్రత్యేక అతిథిగా రావాల్సిందిగా కేసీఆర్‌ను జీవన్ రెడ్డి ఆహ్వానించారు. కాంగ్రెస్‌తో 20 ఏళ్లకుపైగా అనుబంధాన్ని తెంచుకున్న జీవన్ రెడ్డి శుక్రవారం కేసీఆర్‌ను ఎర్రవల్లిలోని ఆయన నివాసంలో కలిశారు. తన బృందంతో కలిసి వచ్చిన జీవన్ రెడ్డికి గులబీ బాస్ ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. జీవన్ రెడ్డి బృందంతో కలిసి లంచ్ చేసిన కేసీఆర్ అనంతరం.. పలు విషయాలు చర్చించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డికి పార్టీలో సముచిత ప్రాధాన్యం ఇస్తామని కేసీఆర్ హామీ ఇచ్చారు. జగిత్యాలలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా రావాలని జీవన్ రెడ్డి ఆహ్వానించగా గులాబీ అధినేత సానుకూలంగా స్పందించారని సమాచారం. బీఆర్ఎస్ పార్టీలో చేరేందుకు టి. జీవన్ రెడ్డికి ముహూర్తం ఖరారు అయింది. ఏప్రిల్ 20వ తేదీన జగిత్యాల వేదికగా బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభ నిర్వహిస్తుందని ఆ పార్టీ నేత కొప్పుల ఈశ్వర్ వెల్లడించారు. ఈ సభలో బీఆర్ఎస్ పార్టీలో జీవన్ రెడ్డి చేరతారని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం ఎర్రవెల్లిలోని ఫామ్ హౌస్‌లో బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌తో కొప్పుల ఈశ్వర్, ఎల్ రమణ సమావేశమయ్యారు. అనంతరం వీరు విలేకర్లతో మాట్లాడుతూ.. కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో జీవన్ రెడ్డి చేరతారని తెలిపారు. ఈ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసేందుకు శనివారం జగిత్యాలలో స్థలాన్ని పరిశీలిస్తామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో రైతు సమస్యలతో పాటు ప్రజా సమస్యలపై ఈ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు వివరించారు. బీఆర్ఎస్ ప్లీనరీ సభకి ముందే పార్టీలో చేరికలు ఉంటాయన్నారు. కేసీఆర్‌తో కలిసి పని చేయడానికి జీవన్ రెడ్డి ముందుకు వచ్చారని చెప్పారు. పార్టీలో తగిన ప్రాధాన్యత ఇస్తామని జీవన్ రెడ్డికి కేసీఆర్ హామీ ఇచ్చారని ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ గుర్తు చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. ప్రజాక్షేత్రంలోకి రానున్నారని ఆ పార్టీ నేత ఎల్.రమణ వెల్లడించారు. ప్రజా సమస్యలపై ఇకపై నిరంతరంగా పోరాటం చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఇకపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడతామని ఎల్ రమణ తెలిపారు.

## సిరిసిల్ల కలెక్టరేట్ బైపాస్ లో రూ. 2.81 కోట్లతో కొత్త 33/11 కె.వి విద్యుత్ ఉపకేంద్రం మంజూరు

తెలంగాణ వీణ న్యూస్ ముస్తాబాద్ (సిరిసిల్ల)

సిరిసిల్ల పట్టణ పరిధిలోని వినియోగదారులకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సరఫరాను అందించే లక్ష్యంతో, సిరిసిల్ల కలెక్టరేట్ బైపాస్ ప్రాంతంలో కొత్తగా 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణానికి శుక్రవారం తెలంగాణ ఉత్తర మండల విద్యుత్ పంపిణీ అనుమతులు మంజూరు చేసిందని శుక్రవారం రాజన్న సిరిసిల్ల సూపెరింటెండింగ్ ఇంజనీర్ బేతి బిక్షపతి తెలిపారు. దీని నిర్మాణానికి మొత్తం రూ. 2,81,48,000/- (రెండు కోట్ల ఎనభై ఒక్క లక్షల నలభై ఎనిమిది వేల రూపాయలు) నిధులు మంజూరు అయినట్లుగా తెలిపారు. ఈ కేంద్రంలో 1×5.0 ఎంవిఏ సామర్థ్యం కలిగిన పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయనున్నారు. విద్యుత్ పంపిణీని క్రమబద్ధీకరించడానికి ఈ సబ్‌స్టేషన్ నుండి 4 కొత్త 11 కె.వి ఫీడర్లను (ఫీడర్-1, 2, 3 మరియు 4) నిర్మించనున్నట్లు ఎస్సీ తెలిపారు. దీంతో వేలాది మంది వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడం జరుగుతుందని తెలిపారు.

## 'పాతికేళ్ల తెలంగాణ కథ' పుస్తక రచన పోటి గడువు పొడిగింపు

న్యూస్ ముస్తాబాద్


తెలంగాణ స్వరాష్ట్ర సాధన ఉద్యమ దశ నుంచి నేటి వరకు తెలంగాణ గొంతును ఆవిష్కరించే ప్రత్యేక గ్రంథాన్ని తీసుకురావాలన్న ఉద్దేశంతో తెలంగాణ సారస్వత పరిషత్తు 'పాతికేళ్ల తెలంగాణ కథ (2000-2025) అనే అంశంపై ప్రకటించిన గ్రంథ రచన పోటీ గడువును మే 10 వరకు పొడిగించడమైంది. 1/8 డెమ్మిసైజులో కనీసం 150 పుటలు ఉండాలి. పోటీకి పంపే రచన (అను సెవెన్ పేజ్ మేకర్ ఓపెన్ ఫైల్) లో పంపాలి. అది స్వీయ రచన అని హామీ పత్రం తప్పక జత చేయాల్సి ఉంటుంది. ఎంపికైన రచనకు 25,000 రూపాయలు నగదు బహుమతి ఉంటుంది. పుస్తకాన్ని పరిషత్తే ప్రచురిస్తుంది. టైపింగ్ ఖర్చులు అదనంగా చెల్లిస్తామని ప్రధాన కార్యదర్శి డా.జె. చెన్నయ్య (9440049323), బాల సాహితి వేత్త గరిపల్లి అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. రచనలు మెయిల్ ద్వారా పంపాలి. telanganasaraswatha-parishath@gmail.com. తెలంగాణ సారస్వత పరిషత్తు, తిలకోడ్, అబిడ్స్, హైదరాబాద్1 చిరునామాకు టైప్ చేసిన ప్రతి పంపాలి. కనీసం మూడు ఎంట్రీలు ఉన్నప్పుడే పోటీకి పరిగణించడం జరుగుతుందని తెలిపారు.

# పదేళ్లలో తెలంగాణను ఆగం చేశారు

**ఇప్పుడేమో ఘనకార్యాలు చేసినట్లు బిల్డప్**

**హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ జూపల్లి**

హైదరాబాద్,ఏప్రిల్10(తెలంగాణ వీణ ):



గత ప్రభుత్వ నాయకులకు సరైన ఆలోచన, అవగాహన లేక రాష్ట్రానికి తీవ్ర నష్టం చేశారని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు. నీళ్లు లేని చోట మాత్రం పదేళ్లలో అనేక ప్రాజెక్టులు కట్టారని విమర్శించారు. కాళేశ్వరం ఇందుకు నిదర్శనమని అన్నారు. పలమూరులో పదేళ్లుగా ఒక్క పని చేయలేదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ధనిక రాష్ట్రం అప్పగిస్తే, రూ.8 లక్షల కోట్లు ఎందుకు అప్పు చేశారని విమర్శించారు. పాలమూరు ప్రాజెక్టు కాలువలకు ఇంకా అనుమతే రాలేదన్న జూపల్లి.. పాలమూరు ప్రాజెక్టుపై రాజకీయాలు చేస్తోంది మీరా? మేమా? అని నిలదీశారు. పాలమూరు ప్రాజెక్టును 80శాతం పూర్తి చేశామని అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. అబద్ధాలతోనే పాలన చేశారని, ప్రజలను మోసం చేశారని అన్నారు. హరీష్ వ్యాఖ్యలపై మంత్రి మండిపడ్డారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులు 80 శాతం పూర్తయ్యాయని హరీశ్‌రావు చెబుతున్న మాటల్లో ఏమాత్రం వాస్తవం లేదని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. రూ.80 వేల కోట్ల అంచనా వ్యయం ఉన్న ప్రాజెక్టులో కేవలం రూ.25 వేల కోట్లు ఖర్చు చేసి 80 శాతం పనులు ఎలా పూర్తి చేశారని నిలదీశారు. కనీసం కాలువల నిర్మాణం పూర్తి చేయలేదని, భూసేకరణ చేపట్టలేదని, పరిపాలనా అనుమతులు కూడా లేవని విమర్శించారు. ఎన్నికల ముందు హడావుడిగా పంపులు ఆన్ చేసి ప్రజలను వంచించారు తప్ప, ఒక్క ఎకరాకైనా నీళ్లు ఇచ్చారా? అని ప్రశ్నించారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం పాలమూరుపై రూ. 7 వేల కోట్లు ఖర్చు చేస్తే, ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు రూ. 8,300 కోట్లు వెచ్చించాయని గుర్తు చేశారు. గొల్లపల్లి రిజర్వాయర్ భూసేకరణలో భాగంగా 2.5 శాతం మంది రైతులకు మాత్రమే నష్టం వాటిల్లుతోందనని... కానీ 97.5 శాతం మంది రైతులకు ప్రయోజనం చేకూరుతోందని తెలిపారు.

తెలంగాణవీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
శనివారం 11 ఏప్రిల్ 2026
www.epaper.telanganaveena.in

# రూ.39,436 కోట్ల విలువైన 31 ప్రాజెక్టులకు ఆమోదం

### క్వాంటమ్ వ్యాలీ ప్రాజెక్టులో మూడు సంస్థల ఏర్పాటు
### విశాఖపట్నం, అనకాపల్లిలో ఏఐ డేటా ప్రాజెక్టు అమలు
### విశాఖలో కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ స్థాపన కోసం సీటెక్ భూముల కేటాయింపు
### సత్యసాయి జిల్లాలో సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్ కోసం ఆర్ఆర్ ఎలక్ట్రానిక్స్‌కు 60 ఎకరాలు
### కేబినెట్ వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి

**అమరావతి,ఏప్రిల్10(తెలంగాణ వీణ ):**




ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశం కీలక నిర్ణయాలు తీసుకుంది. సచివాలయంలో దాదాపు 3 గంటలకు పైగా కేబినెట్ భేటీ కొనసాగగా.. ముఖ్యంగా రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోడీకి మంత్రి మండలి ధన్యవాదాలు తెలియజేసింది. ఈ సమావేశంలో 16వ రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలిలో చర్చించిన పలు పెట్టుబడి ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. మొత్తం రూ.39,436 కోట్ల విలువైన 31 ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ఈ ప్రాజెక్టులు రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడనున్నాయి. అదేవిధంగా, క్వాంటమ్ వ్యాలీ ప్రాజెక్టులో భాగంగా మూడు సంస్థల ఏర్పాటుకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇది సాంకేతిక రంగంలో ముందుకు తీసుకెళ్లే కీలక అడుగుగా భావిస్తున్నారు. ఇక జోనల్ వ్యవస్థకు సంబంధించి కూడా కేబినెట్‌లో చర్చ జరిగింది. రాష్ట్ర పరిపాలనలో సమతుల్యత కోసం తీసుకునే చర్యలపై అధికారులు వివరాలు సమర్పించారు. పలు పరిశ్రమలు, సంస్థలకు భూ కేటాయింపుల విషయంలో కూడా కేబినెట్ అనుమతులు ఇచ్చింది. మొత్తం 60కి పైగా ఎజెండా అంశాలను పరిశీలించిన కేబినెట్, వాటిలో ముఖ్యమైన వాటికి ఆమోదం తెలిపింది. మొత్తానికి, ఈ కేబినెట్ సమావేశం రాష్ట్ర అభివృద్ధికి దిశానిర్దేశం చేసే పలు నిర్ణయాలతో ముగిసిందని అధికారులు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.9.36 లక్షల కోట్లు పెట్టుబడులకు ఆమోదం తెలిపినట్లు మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. తద్వారా 9.62 లక్షల మందికి ఉద్యోగాలు లభించాయన్నారు. సమావేశం వివరాలను మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు. విశాఖపట్నం, అనకాపల్లిలో ఏఐ డేటా ప్రాజెక్టు అమలు ప్రతిపాదనలకు ఆమోదం తెలిపామన్నారు. విశాఖలో కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ స్థాపన కోసం సీటెక్ భూముల కేటాయింపునకు క్యాబినెట్ ఆమోదం ఇచ్చింది. సత్యసాయి జిల్లాలో ఔట్‌సోర్స్ సెమీకండక్టర్ అసెంబ్లీ టెస్టింగ్ సౌకర్యం రానుంది. సత్యసాయి జిల్లాలో సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్ కోసం ఆర్ఆర్ ఎలక్ట్రానిక్స్‌కు 60 ఎకరాల కేటాయింపునకు ఆమోదం ఇచ్చారు. ఏపీఐఐసీ, టీసీఎస్ మధ్య ఒప్పందంలో నిబంధనల సవరణకు ఆమోదం ఇచ్చారు. ఏపీఐఐసీ, రహేజా కార్ప్ సంస్థ మధ్య ఒప్పందంలో నిబంధనల సవరణకు ఆమోదం ఇచ్చారు.

# పరాకాష్టకు చేరిన వైసిపి రాజకీయం

### క్రిమినల్స్‌ఇలానే రాజకీయంచేస్తారు
### మంత్రులతో సిఎం చంద్రబాబు నాయుడు

**అమరావతి,ఏప్రిల్10(తెలంగాణ వీణ ):**

వైసీపీ అరాచకాలు పరాకాష్టకు చేరాయి. ఎవరిని లేపుతారు.. ఇటువంటి క్రిమినల్స్ చేసే బెదిరింపులకు ఎవరూ భయపడరని సీఎం చంద్రబాబు అన్నారు. వైసిపి క్రిమలన్ రాజకీయాలతో జాగ్రత్తగా ఉండాలని మంత్రులకు సూచించారు. వైసీపీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై ఏబీ కేబినెట్‌లో చర్చ జరిగింది. మంత్రి నిమ్మల రామానాయుడు ఈ అంశాన్ని ప్రస్తావించారు. 'కొత్త పలుకు కాదు... ఇక పలుకే ఉండదు' అని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి వ్యాఖ్యానించినట్లు రామానాయుడు కేబినెట్‌కు తెలియజేశారు. దీనిపై సీఎం చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. క్రిమినల్స్‌ను ఎట్టి పరిస్థితుల్లో నూ ఫర్మ్‌గా డీల్ చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. బెదిరించి భయపెడదామని అనుకుంటున్నారని మండిపడ్డారు. ఇటువంటి రాజకీయాలను ఎప్పటికప్పుడు జాగ్రత్తగా గమనించాలని, అన్ని విషయాలను ప్రజలకు తెలియజేయాలని మంత్రులకు సీఎం సూచించారు. 'క్రిమినల్స్ ఇలానే రాజకీయాలు చేస్తారు. వాళ్ల ఆటలు సాగనివ్వకూడదు. ప్రజలకు నిజాలు తెలియచేస్తే సరిపోతుంది. డైవర్షన్ పాలిటిక్స్‌కు వాళ్లు అలవాటు పడ్డారు' అంటూ ముఖ్యమంత్రి విమర్శలు గుప్పించారు.

# ప్రేమజంట ఆత్మహత్య

### ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి

**పల్నాడు,ఏప్రిల్10(తెలంగాణ వీణ ):**

కొండవీడు కోటలో ఓ ప్రేమజంట ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తమ ప్రేమ వివాహాన్ని తల్లిదండ్రులు నిరాకరించడంతో తీవ్ర మనస్తాపం చెందిన ప్రేమజంట పురుగు మందు తాగి బలవన్మరణానికి పాల్పడింది. ఈ సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. యువతీ, యువకుడు ప్రేమించుకోగా.. వారి ప్రేమను పెద్దలు నిరాకరించారు. యువతికి తల్లిదండ్రులు వేరే వ్యక్తితో వివాహం జరిపించారు. దీంతో ఆమె తీవ్రంగా మనస్తాపానికి గురైంది. పెళ్లి అయిన తర్వాత కూడా ప్రేమించిన వ్యక్తిని మరిచిపోలేక... భర్తను వదిలేసి ప్రేమికుడి వద్దకు వచ్చేసిందా యువతి. ఇద్దరు కలిసి జీవించాలని అనుకున్నప్పటికీ పెద్దలు తమ వివాహాన్ని అంగీకరించరని భావించిన ప్రేమజంట కఠిన నిర్ణయం తీసుకుంది. ఈనెల 7న కొండవీడు కోటకు వచ్చిన వీరిద్దరు.. అక్కడే పురుగు మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించారు. వెంటనే గమనించిన స్థానికులు వారిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. అయితే ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఇద్దరూ చనిపోయారు. వీరిద్దరూ గుంటూరుకు చెందిన వారుగా గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రేమ జంట మృతిపై వారి తల్లిదండ్రులకు సమాచారం అందించారు.

# రెండు బైకులు ఢీకొన్న ఘటనలో యువకుడు మృతి

**తిరుపతి,ఏప్రిల్10(తెలంగాణ వీణ ):**

ఎదురెదురుగా బైకులు ఢీకొట్టుకున్న ఘటనలో ఓ యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన శుక్రవారం తిరుపతి జిల్లా చంద్రగిరిలో జరిగింది. చంద్రగిరి మండలం, మల్లాయపల్లె వద్ద రాత్రి రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఇందిరమ్మ కాలనీకి చెందిన నవీన్ కుమార్ (25) అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు క్షతగాత్రుడిని వెంటనే రుయా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో నవీన్ ఈ ఉదయం మృతి చెందాడు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# గల్ఫ్ నుంచి తెలుగు వారి కోసం ఫ్లైట్

### ముందుకు వచ్చిన జజీర ఎయిర్ లైన్స్

**విజయవాడ,ఏప్రిల్10(తెలంగాణ వీణ ):**

పశ్చిమాసియాలో యుద్ధంతో గల్ఫ్‌లో చిక్కుకుపోయిన తెలుగువారు స్వదేశానికి రావడానికి కొత్త విమాన సర్వీసులు అందుబాటులోకి వస్తున్నాయి. యుద్ధానికి రెండు వారాల పాటు విరామం లభించడంతో సౌదీ అరేబియాలోని దమ్మామ్ నుంచి, విజయవాడ మధ్య రిలీఫ్ ఫ్లైట్స్ నడపడానికి జజీరా ఎయిల్‌లైన్స్ సిద్ధమైంది. ఈనెల 13 నుంచి 29 వరకు ఆ ప్రత్యేక సర్వీసులు నడపనుంది. ఈ మేరకు విజయవాడ విమానాశ్రయ అధికారులకు సమాచారం ఇవ్వటంతో పాటు స్లాట్‌ను బుక్ చేసుకుంది. సోమ, బుధ, శుక్రవారాల్లో ఆ విమానాలు నడుస్తాయి. ఎయిర్‌పోర్టు అధికారులకు ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం విజయవాడ, దమ్మామ్‌ల మధ్యనే విమానాలు నడుస్తాయి. దమ్మామ్‌కు చేరాక అక్కడి నుంచి కువైట్‌కు కూడా ఈ సర్వీసులు వెళ్లనున్నట్టు తెలుస్తోంది.

# కడప జిల్లాలో దారుణ ఘటన

### కీర్తన అనే విద్యార్థిని హత్య

**కడప,ఏప్రిల్10(తెలంగాణ వీణ ):**

కడప జిల్లాలో దారుణ ఘటన చోటుచేసుకుంది. మైదుకూరు సమీపంలోని ఖాజీపేట అగ్రహారంలో కీర్తన అనే విద్యార్థిని హత్యకు గురైన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ప్రేమోన్మాది దాడిగా భావిస్తున్న ఈ ఘటన ప్రజలను షాక్‌కు గురిచేసింది. పోలీసులు చెబుతున్న సమాచారం ప్రకారం, కీర్తనపై ఒక వ్యక్తి కత్తితో దాడి చేసి గొంతు కోసినట్లు అనుమానిస్తున్నారు. తీవ్రంగా గాయపడిన ఆమెను వెంటనే చికిత్స నిమిత్తం కడపకు తరలిస్తుండగా, మార్గమధ్యంలోనే ఆమె మృతి చెందినట్లు తెలుస్తోంది. ఈ ఘటనకు సంబంధించి ఆంజనేయకొట్టాలు గ్రామానికి చెందిన శ్రీనివాసులు అనే వ్యక్తిపై పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఘటన అనంతరం అతడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ప్రేమ వ్యవహారం నేపథ్యంలో ఈ దారుణం జరిగినట్టు స్థానికులు భావిస్తున్నారు. అయితే, అసలు కారణాలు ఏమిటన్నది పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు అన్ని కోణాల్లో విచారణ చేపట్టారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నా.. శిక్షలు పడుతున్నా.. ఇలాంటి ఘటనలు ఆందోళన కలిగిస్తూనే ఉన్నాయి..

# హైదరాబాద్-విజయవాడ మధ్య విమాన సర్వీసు

### ఫ్లై 91 విమాన సర్వీసును ప్రారంభించిన రామ్మోహన్ నాయుడు

**శ్రీకాకుళం/విజయవాడ,ఏప్రిల్10(తెలంగాణ వీణ ):**

హైదరాబాద్ - విజయవాడ మధ్య ప్రయాణించే వారికి శుభవార్త. ప్రాంతీయ విమానయాన సంస్థ ఫ్లై 91 తన నూతన సర్వీసులను తెలుగు రాష్ట్రాల మధ్య అధికారికంగా ప్రారంభించింది. రెండు తెలుగు రాష్ట్రాల రాజధానుల మధ్య ప్రయాణ దూరాన్ని తగ్గించడంతో పాటు, సామాన్యులకు విమాన ప్రయాణాన్ని చేరువ చేసే లక్ష్యంతో ఫ్లై 91 సంస్థ తన కార్యకలాపాలను విస్తరించింది. కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఈ నూతన సర్వీసును శ్రీకాకుళం నుంచి వర్చువల్‌గా పచ్చజెండా ఊపి ఈ సర్వీసును శుక్రవారం ప్రారంభించారు. తక్కువ ధరలో వేగవంతమైన ప్రయాణాన్ని అందించడమే ఈ సంస్థ ప్రధాన ఉద్దేశ్యం. విమాన సర్వీసును ప్రారంభించిన అనంతరం కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా టైర్-2, టైర్-3 నగరాలను అనుసంధానించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రాంతీయ కనెక్టివిటీని పెంచడం ద్వారా సామాన్యులు కూడా విమానం ఎక్కాలన్న ప్రధానమంత్రి కల నిజమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విజయవాడ - హైదరాబాద్ మధ్య రద్దీ దృష్ట్యా ఈ సర్వీస్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.రోడ్డు మార్గంలో సుమారు 5 నుంచి 6 గంటల సమయం పట్టే ప్రయాణం, విమానం ద్వారా కేవలం 50 నిమిషాల నుంచి గంటలో పూర్తవుతుంది. హైదరాబాద్‌లో ఐటీ రంగం, విజయవాడలో వ్యాపార రంగాలు బలంగా ఉన్న నేపథ్యంలో, ఈ విమాన సర్వీస్ వ్యాపారవేత్తలకు వరంలా మారనుంది. ఫ్లై 91 సంస్థ తన టికెట్ ధరలను ఇతర విమాన సంస్థలతో పోలిస్తే అందుబాటులో ఉంచేలా ప్రణాళికలు చేస్తోంది. ఈ సంస్థ గోవా కేంద్రంగా పనిచేస్తున్న ఒక ప్రాంతీయ విమానయాన సంస్థ. ఇది ప్రధానంగా తక్కువ దూరం ఉండే నగరాల మధ్య సర్వీసులను నడుపుతోంది. తెలుగు రాష్ట్రాల్లో తమ నెట్‌వర్క్‌ను పెంచుకోవడం ద్వారా ప్రయాణికులకు మరిన్నిసౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి. ఈ కొత్త సర్వీసు అందుబాటులోకి రావడం వల్ల అటు విజయవాడ ప్రాంత ప్రజలకు, ఇటు హైదరాబాద్ ప్రజలకు రవాణా పరంగా మరిన్ని వెసులుబాట్లు కలగనున్నాయి. ఈ విమాన సర్వీసు అందుబాటులోకి రావడం వల్ల రోడ్డు ప్రయాణంపై ఒత్తిడి తగ్గనుందని భావిస్తున్నారు.

# ఎసి వాటర్ పడడంపై గొడవ

### అన్నా చెల్లెళ్లపై తండ్రీకొడుకుల దాడి
### బ్లేడ్‌తో దాడిచేయడంతో గాయాలు..ఆస్పత్రికి తరలింపు

**కాకినాడ,ఏప్రిల్10(తెలంగాణ వీణ ):**

చిన్న విషయాలకే ఒకరిపై ఒకరు దాడులు చేసుకుంటున్న ఘటనలు ఎన్నో చూశాం. కూర్చుని మాట్లాడుకోవాల్సిన విషయాల్లో కూడా కత్తులు, రాడ్లతో దాడులకు తెగబడుతున్నారు.ఈ ఘటనల్లో కొందరు గాయాలపాలై బయటపడుతుండగా.. మరికొందరు ఏకంగా ప్రాణాలే కోల్పోతున్న పరిస్థితి. కాకినాడ జిల్లా జగ్గంపేటలో ఏసీ వాటర్ విషయంపై తలెత్తిన చిన్న వివాదం.. దాడిగా మారి.. ఇద్దరిని తీవ్ర గాయాలపాలయ్యేలా చేసింది. జగ్గంపేట మండలం నెహ్రూ కాలనీలో ఓ ఇంటి వాకిలిలో ఏసీ నుంచి వచ్చే వాటర్ పడుతుందన్న కారణంగా పక్కంటి మహిళ, ఆమె అన్నపై తండ్రీకొడుకులు దారుణాని కి పాల్పడ్డారు. అన్నాచెల్లెలిపై బ్లేడ్‌తో దాడి చేయడంతో వారు గాయపడ్డారు. మొదట ఈ వివాదం చిన్నగా మొదలైనప్పటికీ తరువాత చిలికి చిలికి గాలివానగా మారింది. ఆగ్రహంతో తండ్రీకొడుకులు కలిసి పక్కంటి మహిళ, ఆమె అన్నపై బ్లేడ్‌తో విచాక్షణారహితంగా దాడి చేశారు. ఇద్దరికీ తీవ్ర గాయాలవడంతో వెంటనే వారిని ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఇద్దరికీ వైద్యులు చికిత్స అందజేస్తున్నారు. విషయం తెలిసిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తండ్రీకొడుకులపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఏసీ వాటర్ విషయంలో తండ్రీకొడుకులు ప్రవర్తించిన తీరు స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# పోలీసుల కిరాతక చర్యలకు ఓ హెచ్చరిక

### తమిళనాడు మధురై కోర్టు తీర్పుపై సర్వత్రా చర్చ
### పోలీసులపై పనిభారం తగ్గించాలని సూచనలు

**విజయవాడ,ఏప్రిల్10(తెలంగాణ వీణ ):**

ఆరేళ్ళ క్రితం తమిళనాడులో జరిగిన 'లాకప్ డెత్' కేసులో ట్రయల్ కోర్టు విచారణ ముగిసి తొమ్మిది మంది పోలీసులను ముద్దాయిలుగా ఖరారు చేస్తూ వారందరికీ మరణ శిక్ష విధించడం సంచలనం కలిగించింది. ఈ తీర్పుపై ఇప్పుడు సర్వత్రా చర్చ సాగుతోంది. పోలీసుల అతిపై కోర్టు సరైన తీర్పు ఇచ్చిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అలాగే స్టేషన్‌లో టార్చర్ పెట్టే వారికి ఈ కేసు ఓ హెచ్చరికగా సూచిస్తున్నారు. ఇక వివరాల్లోకి వెళితే...కరోనా సమయంలో సదరు లాక్‌డౌన్ నిబంధనల్ని అతిక్రమించారన్న కారణంతో చిరు వ్యాపారులైన తండ్రీకొడుకులను అరెస్ట్ చేశారు. వారిని ఆ రాత్రంతా చిత్రహింసలకు గురిచేయగా ప్రాణాలు కోల్పోయారు. కస్టడీ లోకి తీసుకున్న ఆరోగ్యవంతులైన ఇద్దరు పౌరులు ఒక్క రోజులోనే అనారోగ్యంతో మరణించడానికి పోలీసులు పెట్టిన చిత్రవధ ఏకైక కారణం అన్నది తేలిపోయింది. ఆ దుర్మార్గపు చర్య ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత, ఆందోళన నింపగా మద్రాస్ హైకోర్టు సుమోటోగా కేసుని స్వీకరించి?సిబిఐ దర్యాప్తునకు ఆదేశించింది. ఫలితంగా పోలీసుల నేరం నిరూపణ అయ్యింది. బాధాకరమైన విషయమేమిటంటే ఆ మృతులిద్దరూ కరోనా లాక్‌డౌన్ నిబంధనల్ని కూడా అతిక్రమించలేదని. అది కూడా తప్పుడు బనాయింపు అని. ఆ సంఘటనకి బాధ్యులైన 9 మంది పోలీసు అధికారులకూ నేడు కోర్టు మరణ శిక్ష విధించడం సరైన తీర్పు. ఇంకా పైకోర్టులో అప్పీళ్లు, న్యాయ పక్రియలు పూర్తయ్యి అంతిమ తీర్పు రావడం ఎలాఉన్నా ప్రస్తుతానికి బాధిత కుటుంబాలకు ఊరట. అధికారాన్ని అడ్డుపెట్టుకుని,చేయగూడని పనులు చేసే అధికారులకు ఇది ఒక హెచ్చరిక. ఇదే సమయంలో దేశం పోలీసు సంస్కరణల దిశగా ఆలోచించాలి. వారు ఎదుర్కొంటున్న విపరీత పని ఒత్తిడి సమస్య, సిబ్బంది లేమి, దర్యాప్తు, శాంతి భద్రతలను వేర్వేరుగా నిర్వహించే యంత్రాంగం లాంటివి తీర్చుతూనే, తప్పుడు పనులు చేసే అధికారుల్ని వెంటనే కఠినంగా శిక్షించే ఏర్పాట్లు ఉండాలని అంటున్నారు. సమాజానికి అప్పుడే శాంతిభద్రతలకు భరోసా ఉంటుందని భావిస్తున్నారు.

# పాముకాటులో బాలిక మృతి

### ఆస్పత్రికి తరలించే లోపే హరీమన్న ప్రాణం

**కాకినాడ,ఏప్రిల్10(తెలంగాణ వీణ ):**

యు.కొత్తపల్లి మండలం పొన్నాడ శివారు కోనపాపపేటలో విషాద ఘటన చోటు చేసుకుంది. పాము కాటుకు గురై చప్పా దీపిక(13) అనే బాలిక మృతి చెందింది. ఇంట్లో మంచం మీద నిద్రిస్తుండగా రాత్రి 2.30 సమయంలో బాలికను త్రాచుపాము కరిచింది. ఎలుక కరిచిందని భావించి తల్లి మల్లీశ్వరికి చెప్పగా ఉదయం ఆసుపత్రికి వెళ్ళి ఇంజెక్షన్ చేయిద్దామని చెప్పడంతో మరలా బాలిక నిద్రించింది. అయితే తెల్లవారుజామున 4 గంటల సమయంలో ఇబ్బందిగా ఉందని బాలిక చెప్పడంతో ఆసుపత్రికి తీసుకెల్దామని బంధువులను పిలిచింది. అప్పటికే బాలికకు నోటి వెంట నురగలు రావడంతో అంబులెన్స్‌కు కుటుంబసభ్యులు సమాచారం అందించారు.

# కేబినేట్ ఎజెండా ముందే లీక్

### కీలక అంశాలు సైతం ముందే వెల్లడి
### గతంలో ఇలా జరిగితే ఎన్టీఆర్ కేబినేట్ రద్దు చేశారు
### సమాచారం లీక్ అయితే అందుకు మంత్రులదే బాధ్యత
### కేబినేట్ భేటీలో సిఎం చంద్రబాబు సీరియస్ వార్నింగ్
### జలధార తదితర పథకాలపై ప్రచారం కల్పించాలని ఆదేశం


**అమరావతి,ఏప్రిల్10(తెలంగాణ వీణ ):**

సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన కేబినెట్ సమావేశం దాదాపు 3 గంటలకు పైగా సాగింది. ఈ సమావేశంలో.. అమరావతికి ఆమోదంపై కేంద్రానికి, ప్రధాని మోడీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడంతో పాటు.. కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేసింది కేబినెట్.. అయితే, ఎజెండా అంశాలపై చర్చ ముగిసిన తర్వాత.. మంత్రులతో ప్రత్యేకంగా సమావేశమైన సీఎం చంద్రబాబు.. కీలక సమాచారం లీక్ అవుతున్న అంశంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేబినెట్ అజెండాతో పాటు ప్రభుత్వానికి సంబంధించిన ముఖ్యమైన వివరాలు ముందుగానే బయటకు ఎలా వస్తున్నాయంటూ మంత్రులను ప్రశ్నించారు. ఇకపై క్యాబినెట్ సమావేశానికి ముందే ఎజెండా లీకైతే సంబంధిత మంత్రులే బాధ్యత వహించాల్సి వస్తుందని స్పష్టంగా హెచ్చరించారు. గతంలో ఇలాంటి లీకుల కారణంగా ఎన్టీఆర్ తన కేబినెట్‌ను రద్దు చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ, అలాంటి పరిస్థితి మళ్లీ రాకూడదని చెప్పారు. ఎన్టీఆర్ ఎవరు లేకుండా 15 రోజులు ప్రభుత్వాన్ని నడిపారని సీఎం గుర్తు చేశారు. పేపర్ లీక్ కేసులో ఆ రోజు బాలయోగి రాజీనామా చేశారని చెప్పారు. ఇప్పుడు సాంకేతికతతో ఎవరి నుంచి లీక్ అయిందో తేలికగా కనుక్కోవచ్చని స్పష్టం చేశారు. మంత్రులు, కార్యదర్శులు బాధ్యతగా ఉండాలని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు.మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అదేవిధంగా, ప్రభుత్వ పథకాల అమలుపై కూడా సీఎం మంత్రులకు పలు సూచనలు చేశారు. 'జలధార' పథకం గురించి ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని సూచించారు. పాస్‌బుక్స్ వ్యవహారంపై రెవెన్యూ అధికారులు, సంబంధిత మంత్రులు నెలకు కనీసం నాలుగు సార్లు ప్రాంతాల వారీగా పర్యటించాలని ఆదేశించారు. 'సూర్య ఘర్' పథకంపై మరింత దృష్టి పెట్టాలని, వచ్చే ఏడాదితో ముగియనున్న లక్ష్యాలను సమయానికి పూర్తి చేయాలని మంత్రులకు నిర్దేశిరచారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే మహిళా బిల్లుపై కూడా కేబినెట్‌లో చర్చ జరిగింది. ఇక, రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. మూడు నుంచి నాలుగు నెలల వ్యవధిలో ఎన్నికలు నిర్వహించే అవకాశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. మొత్తంగా, ఏపీ కేబినెట్‌లో లీకుల అంశంపై సీఎం చంద్రబాబు గట్టి హెచ్చరిక జారీ చేయడంతో పాటు, ప్రభుత్వ పథకాల అమలుపై స్పష్టమైన దిశానిర్దేశర చేశారు. అజెండా అంశాలు ముగిశాక వివిధ అంశాలపై మంత్రులతో సీఎం చర్చించారు. కేబినెట్ సమావేశం ప్రారంభమైనా అజెండా మాత్రం మంత్రులకు రాలేదని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రస్తావించారు. అజెండా ముందే వస్తే స్టడీ చేసుకుని కేబినెట్‌కు వచ్చే వీలు ఉండేదన్నారు. దీంతో వివిధ శాఖల కార్యదర్శుల పనితీరుపై ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. వ్యవస్థలు రాను రాను మరింత ఉపయోగపడాల్సింది పోయి క్లిష్టంగా మారుతున్నాయంటూ అధికారుల తీరను ముఖ్యమంత్రి తప్పుబట్టారు. కార్యదర్శులు గతంలో స్జబెక్టుల్లో భాగస్వాములవుతూ చర్చల్లో ఏ సందేహం వచ్చినా పూర్తిగా నివృత్తి చేసేందుకు చొరవ చూపేవారని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. ఇప్పుడా పరిస్థితి లేదంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. డీమ్డ్ యూనివర్సిటీలను రాష్ట్రంలో ఎక్కువ ప్రమోట్ చేయాలని సీఎం ఆదేశించారు. 10 ఎకరాలు తక్కువ కాకుండా నిబంధనలు పెట్టి నాణ్యత పెంచుతూ ఎక్కువ సంఖ్యలో డీమ్డ్ యూనివర్సిటీలను అందుబాటు లోకి తీసుకురావాలన్నారు. ఇతర రాష్ట్రాలతో పోల్చితే ఏపీలో తక్కువ డీమ్డ్ యూనివర్సిటీలు ఉన్నాయని సీఎం తెలిపారు. జలధార, సూర్యఘర్, పీఎం కుసుమ్, పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను మంత్రులు ఓనర్ షిప్ తీసుకోవాలని సీఎం దిశానిర్దేశర చేశారు. ప్రతి మంత్రి పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీకి సంబంధించి నాలుగు కార్యక్రమాల్లో అయినా పాల్గొనాలని ఆదేశించారు. కూటమి ఎమ్మెల్యేలూ ఇదే అనుసరించాలన్నారు.




## కథలో బలం లేకున్నా కథనంలో కొత్తదనండెకాయిట్‌గా ఫర్వాలేదనిపించిన అడవిశేష్

అడివి శేష్ డబుల్ హ్యాట్రిక్ విజయాలతో జోరు మీదున్నారు. పైగా ’మేజర్’తో జాతీయ స్థాయిలోనూ గుర్తింపు తెచ్చుకున్నాడు. దీంతో ఇప్పుడాయన నుంచి రానున్న ’డెకాయిట్’పై ఇటు దక్షిణాదిలోనూ.. అటు ఉత్తరాదిలోనూ మంచి అంచనాలు ఏర్పడ్డాయి. హరిదాస్ (అడివి శేష్) ఓ హత్య కేసులో 13 ఏళ్లుగా జైలు జీవితం అనుభవిస్తుంటాడు. ఓరోజు తనని కడప జైలు నుంచి మారుస్తుండగా పోలీసుల నుంచి తప్పించు కుంటాడు. దీనికోసం ఇషాద్ భాయ్ (అతుల్ కులకర్ణి) అతనికి సాయం చేస్తాడు. హరి అలా తప్పించుకోగానే తనని దుబాయ్ పంపేందుకు అన్ని ఏర్పాట్లు చేయగా.. దానికోసం ఇంకా రూ.60లక్షలకు పైగా డబ్బు అవసరమవుతుంది. అయితే అతను దుబాయ్‌కి వెళ్లేలోపు తనకు అవసరమైన డబ్బు సంపాదించడంతో పాటు మరో పని కూడా చేయాలనుకుంటాడు. తనని జైలు పాలయ్యేలా చేసిన తన మాజీ ప్రేయసి సరస్వతి అలియాస్ జూలియట్ (మృణాల్ ఠాకూర్)పై పగ తీర్చుకోవాలని నిర్ణయించుకుంటాడు. ఈక్రమంలోనే ఆమెను వెతుక్కుంటూ ఇంటికెళ్లగా ఓ ఆరేళ్ల కూతురి తల్లిగా దర్శనమిస్తుంది సరస్వతి. ఆమె భర్త భాస్కర్ (వైభవ్) తీవ్ర అనారోగ్యానికి గురై ఆస్పత్రి పాలై ఉంటాడు. తన ప్రాణాలు కాపాడాలంటే ఆమెకు రూ.1కోటి డబ్బు అవసరం. ఆమె పరిస్థితిని చూసిన హరి.. తన ఆర్థిక అవసరాన్ని అడ్డం పెట్టుకునే దెబ్బ కొట్టాలని ఓ ప్రణాళిక రచిస్తాడు. హరిని సరస్వతి హత్య కేసులో ఎందుకు ఇరికించింది? దీనికి ఆమె భర్త భాస్కర్‌కు ఉన్న లింకేంటి? ఈ కథలో సీఐ స్వామి అలియాస్ రాంబాబు (అనురాగ్ కశ్యప్), కరుణ హాస్పిటల్స్ ఛైర్మన్ (ప్రకాశ్ రాజ్), మల్లి (కామాక్షి భాస్కర్ల) పాత్రలకు ఉన్న ప్రాధాన్యత ఏంటన్నదే కథ. అడివి శేష్ సినిమా అనగానే ప్రేక్షకుల్లో బలమైన భరోసా కనిపిస్తుంది. తను ఓ కథ ఎంచుకున్నాడంటే తప్పకుండా అందులో ఏదో వైవిధ్యత ఉంటుందని.. థ్రిల్‌కు ఏ లోటు ఉండదని అందరి నమ్మకం. ఇక ఈసారి ’డెకాయిట్’కి తనే స్వయంగా కథ, స్క్రీన్‌ప్లే అందించాడనే సరికి దీనిపై ప్రేక్షకుల్లో అంచనాలు మరింత రెట్టింపయ్యాయి. కథ, కథనాల్లో మరీ అంత కొత్తదనమేమీ లేకపోయినా కొన్ని మెరుపులతో ఆ లోటు తెలియనీయలేదు. ఓ కులాంతర ప్రేమకథకు.. తనదైన శైలిలో ట్విస్ట్‌లు, టర్న్‌లు జోడించి ఓ మాస్ యాక్షన్ సినిమాని ఆవిష్కరించే ప్రయత్నం చేశారు శేష్ . హీరో ఎప్పుడైతే జైలు నుంచి తప్పించుకుంటాడో అక్కడి నుంచి సినిమా వేగం పుంజుకుంటుంది. హీరో ఎప్పుడైతే కథానాయిక జీవితంలోకి తిరిగి ఎంట్రీ ఇస్తాడో అక్కడి నుంచి కథలో సంఘర్షణ మొదలవుతుంది. వాళ్లిద్దరూ కలిసి డబ్బు దోచుకునేందుకు సిద్ధమైనప్పటి నుంచి ఆ సంఘర్షణ రెట్టింపవుతుంది. ఓ వైపు నాయకానాయికల్ని వెతికి పట్టుకునేందుకు సీఐ స్వామి రంగంలోకి దిగడం.. వాళ్లని తప్పించుకుని, కథానాయికని పోలీసులకు పట్టించాలని హీరో చేసే ప్రయత్నాలతో ద్వితీయార్థం థ్రిల్లింగ్‌గా మొదలవుతుంది. క్లైమాక్స్‌ని భావోద్వేగభరితంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేశారు. ఈక్రమంలో హీరో చేసే త్యాగం ’ప్రేయసి రావే’ లాంటి క్లాసిక్ చిత్రాన్ని గుర్తు చేస్తుంది. కాకపోతే ఆ ముగింపును ప్రేక్షకులు ఎలా స్వీకరిస్తారన్న దానిపై చిత్ర ఫలితం ఆధారపడి ఉంది.హరిదాస్ పాత్రలో మాసీ లుక్స్‌లో అడివి శేష్ కనిపించిన విధానం.. తన నటన.. మదనపల్లి యాసలో పలికిన సంభాషణలు అన్నీ ప్రేక్షకుల్ని అలరిస్తాయి. యాక్షన్‌తో పాటు భావోద్వేగభరిత సన్ని వేశాల్లోనూ అదరగొట్టారు. తన జూలియట్‌గా సరస్వతి పాత్రలో మృణాల్ ఒదిగిన తీరు ఆకట్టుకుంటుంది. అడివి శేష్ రాసుకున్న కథలో కొత్తదనం లేదు. స్క్రీన్‌ప్లేతో తనదైన శైలిలో అక్కడక్కడా మ్యాజిక్ చేసే ప్రయత్నం చేశారు.



## డెకాయిట్..అడవి శేష్ కెరీర్‌లో అత్యుత్తమ ప్రదర్శన నటుడు నాని ప్రత్యేక అభినందనలు

అడివి శేష్, మృణాల్ ఠాకూర్ ప్రధాన పాత్రల్లో నటించిన రొమాంటిక్ క్రైమ్ థ్రిల్లర్ ’డెకాయిట్’ శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా విడుదలై పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. ఈ నేపథ్యంలో నేచురల్ స్టార్ నాని ఈ చిత్రంపై ప్రశంసల వర్షం కురిపించాడు. అడివి శేష్ కెరీర్‌లోనే ఇది అత్యుత్తమ ప్రదర్శన అని, ’డెకాయిట్’ ఒక నిజమైన బ్లాక్ బస్టర్ అని ఎక్స్ వేదికగా కొనియడారు. ’డెకాయిట్’ సినిమా ప్రీమియర్ చూసిన అనంతరం నాని తన ఎక్స్ ఖాతాలో స్పందిస్తూ, ’డెకాయిట్.. ఒక నిజమైన బ్లాక్ బస్టర్! ఈ థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్‌ను అస్సలు మిస్ కావద్దు. అడివి శేష్ అద్భుతంగా నటించాడు, తన కెరీర్‌లో ఇదే బెస్ట్ పెర్ఫార్మెన్స్. అడివి శేష్‌కు, రచయిత అబ్బూరి రవి గారికి, స్క్రీన్ ప్లే విభాగానికి నా అభినందనలు అని నాని పేర్కొన్నారు. అలాగే హీరోయిన్ మృణాల్ ఠాకూర్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ, ’మృణాల్.. ఈ పాత్రలో నువ్వు చాలా అందంగా లీనమైపోయావు. నీ ఖాతాలో మరో గొప్ప సినిమా చేరింది’ అని ప్రశంసించారు. చిత్ర దర్శకుడు షనీల్ డియో పనితీరును, సంగీతాన్ని మరియు విజువల్స్‌ను నాని ప్రత్యేకంగా మెచ్చుకున్నారు. నిర్మాత సుప్రియ యార్లగడ్డ ఈ ఏడాదిలోనే ఒక అద్భుతమైన చిత్రాన్ని నిర్మించారని నాని కొనియాడారు. నాని చేసిన పోస్ట్‌పై అడివి శేష్ స్పందిస్తూ, థాంక్యూ సో మచ్ బిగ్ బ్రో. మీ రివ్యూ చూశాక మా టీమ్ అంతా చాలా ఉత్సాహంగా ఉన్నారు. మీ మాటలు నాకు ఎంతో ప్రత్యేకం. నిజంగా నా మనసు నిండిపోయిందని కృతజ్ఞతలు తెలిపారు. ఈ సినిమాకు ప్రీమియర్ నుంచే పాజిటివ్ రివ్యూలు వస్తుండటంతో ’డెకాయిట్’ బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధిస్తుందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.





## నటుడు ప్రభాస్ లెజెండ్ దురంధర్ దర్శకుడు ఆదిత్యధర్ కితాబు

బాలీవుడ్ సెన్సేషన్ డైరెక్టర్ ఆదిత్య ధర్ మన రెబల్ స్టార్ ప్రభాస్ కు ’లెజెండ్’ అంటూ కితాబిచ్చేశారు. రెబల్ స్టార్.. ఇండియాస్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్ ఇవి ప్రభాస్ ను ఫ్యాన్స్ ముద్దుగా పిలుచుకునే పేర్లు. ఈశ్వర్ తో మొదలైన ప్రభాస్ జర్నీ నేడు దేశం గర్వించే రేంజ్ కు చేరుకుంది. కానీ మన డార్లింగ్ చాలా సింపుల్ గా కూల్ గా ఉంటాడు తప్ప స్టార్‌డమ్ గురించి ఎప్పుడూ గొప్పలు చెప్పుకోరు. ఎంతటి వారైనా ప్రభాస్ తో కలిసి వర్క్ చేసారంటే ప్రేమలో పడిపోవాల్సిందే. తాజాగా ఇటీవల సందీప్ రెడ్డి వంగాతో కలిసి ’ధురంధర్ 2’ సినిమాను వీక్షించారు ప్రభాస్. అయితే, సినిమా చూసి సైలెంట్‌గానే వెళ్ళిపోయాడు డార్లింగ్. కనీసం సోషల్ మీడియాలో రివ్యూ కూడా ఇవ్వలేదు. కానీ, ఆ సినిమా దర్శకుడు ఆదిత్య ధర్ స్పందించిన తీరు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. సందీప్ రెడ్డి వంగా చేసిన పోస్ట్‌కు రిప్లై ఇచ్చిన ఆదిత్య.. ‘ది లెజెండ్ ప్రభాస్ సర్‌కి నా ప్రేమను తెలియజేయండి‘ అంటూ ట్వీట్ చేశారు. ఇక్కడి నుంచి సోషల్ మీడియాలో లెజెండ్ ప్రభాస్ ట్యాగ్స్ ఓ రేంజ్‌లో ట్రెండ్ అవుతున్నాయి. ఇప్పటికే సందీప్ రెడ్డి వంగా ఆయనను ’ఇండియాస్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్’ అనే బిరుదు ఇచ్చారు. ఇప్పుడు మరో సంచలన దర్శకుడు ఆదిత్య ధర్ ఏకంగా ’ది లెజెండ్’ అని ట్యాగ్ ఇవ్వడంతో.. రెబల్ స్టార్ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో రచ్చ రచ్చ చేస్తున్నారు. ఆదిత్య ధర్ లాంటి దర్శకులు ప్రభాస్ పట్ల చూపిస్తున్న ఈ గౌరవం చూస్తుంటే, ఆయన కేవలం ఒక నటుడు మాత్రమే కాదు, ఇండియన్ సినిమాకు ఒక బ్రాండ్ అని కామెంట్స్ చేస్తున్నారు.




## కొరియన్ కనకరాజు నుంచి కమ్సాహంనిదా’ పాట ప్రోమో

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, దర్శకుడు మేర్లపాక గాంధీ కాంబినేషన్‌లో వస్తున్న లేటెస్ట్ క్రేజీ ప్రాజెక్ట్ ’కొరియన్ కనకరాజు’ . ఇండో-కొరియన్ నేపథ్యంలో హారర్-కామెడీ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్‌ను చిత్ర బృందం ఘనంగా ప్రారంభించింది. ఈ చిత్రంలోని మొదటి పాట ’కమ్సాహంనిదా’ ప్రోమోను తాజాగా విడుదల చేయగా, దీనికి విశేష స్పందన లభిస్తోంది. సంగీత దర్శకుడు ఎస్. థమన్, వరుణ్ తేజ్ మరియు దర్శకుడు మేర్లపాక గాంధీ మధ్య సాగే ఫన్నీ సంభాషణలతో కూడిన ఈ ప్రోమో యూట్యూబ్‌లో ట్రెండింగ్‌గా నిలిచింది. మెలోడీ కింగ్ సిద్ శ్రీరామ్ ఆలపించిన ఈ పూర్తి పాటను ఏప్రిల్ 11న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన రితికా నాయక్ కథానాయికగా నటిస్తుండగా, స్టార్ కమెడియన్ సత్య కీలకమైన వినోదాత్మక పాత్రలో అలరించనున్నారు. కొరియా సంస్కృతికి మరియు లోకల్ క్యారెక్టర్ అయిన కనకరాజుకు మధ్య ఉన్న విచిత్రమైన సంబంధాన్ని దర్శకుడు మేర్లపాక గాంధీ తన మార్కు వినోదంతో వెండితెరపై ఆవిష్కరించబోతున్నాడు. ఇప్పటికే మేజర్ షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం, ఆఖరి షెడ్యూల్‌ను దక్షిణ కొరియాలోని అందమైన లొకేషన్లలో పూర్తి చేసుకోబోతుంది. యూవీ క్రియేషన్స్ మరియు ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై వంశీ, ప్రమోద్ మరియు విక్రమ్ ఈ చిత్రాన్ని భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు. వరుస పరాజయాల తర్వాత వరుణ్ తేజ్ ఈ డిఫరెంట్ కథాంశంతో మళ్లీ హిట్ ట్రాక్ ఎక్కడం ఖాయమని అభిమానులు ఆశిస్తున్నారు.

## మైఖేల్ జాక్సన్ బయోపిక్ ట్రైలర్ విడుదల విడుదల

ప్రపంచవ్యాప్తంగా సంగీత ప్రియులు ఎంతగానో ఎదురుచూస్తున్న పాప్ రారాజు మైఖేల్ జాక్సన్ బయోపిక్ ’మైఖేల్’ ఫైనల్ ట్రైలర్‌ను చిత్రయూనిట్ తాజాగా విడుదల చేసింది . ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో మైఖేల్ జాక్సన్ మేనల్లుడు జాఫర్ జాక్సన్ టైటిల్ రోల్ పోషిస్తుండగా, ట్రైలర్‌లో ఆయన బాడీ లాంగ్వేజ్, డ్యాన్స్ మూమెంట్స్ మరియు లుక్ అచ్చం మైఖేల్ జాక్సన్‌ను తలపిస్తుండటం విశేషం. దర్శకుడు ఆంటోయిన్ ఫుక్వా తెరకెక్కించిన ఈ ట్రైలర్‌లో ’బీట్ ఇట్’, ’థ్రిల్లర్’, ’బిల్లీ జీన్’ వంటి ఐకానిక్ సాంగ్స్ ప్రదర్శనలతో పాటు, మైఖేల్ వ్యక్తిగత జీవితంలోని భావోద్వేగ అంశాలను, బాల్యంలో ఆయన ఎదుర్కొన్న సంఘర్షణలను మరియు వివాదాలను ఎంతో ఆకట్టుకునేలా చూపించారు. ఆస్కార్ విజేత గ్రాహమ్ కింగ్ నిర్మించిన ఈ చిత్రంలో కోల్‌మన్ డొమింగో, నియా లాంగ్, మైల్స్ టెల్లర్ వంటి హాలీవుడ్ ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషించారు. కేవలం ఒక సంగీత ప్రయాణంలా కాకుండా, ఒక లెజెండరీ స్టార్ జీవితంలోని ఎత్తుపల్లాలను ఆవిష్కరించే ఈ చిత్రంపై ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. అన్ని హంగులతో రూపుదిద్దుకున్న ఈ చిత్రం ఏప్రిల్ 24న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది.





## ధోనినే నా రోల్ మోడల్'.. ముకుల్ చౌదరి కీలక వ్యాఖ్యలు

ఐపీఎల్ అంటేనే అనామక ఆటగాళ్లను రాత్రికి రాత్రే స్టార్లుగా మార్చే వేదిక. 2026 సీజన్‌లో అటువంటి ఒక అద్భుత సంచలనం నమోదైంది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో కేకేఆర్ బౌలర్లను ఉతికి ఆరేసిన ముకుల్ చౌదరి ఇప్పుడు క్రికెట్ ప్రపంచంలో హాట్ టాపిక్ అయ్యాడు. కేవలం 27 బంతుల్లోనే మెరుపు హాఫ్ సెంచరీతో లక్నో సూపర్ జెయింట్స్ కి అద్భుత విజయాన్ని అందించిన ఈ కుర్రాడి వెనుక ఒక స్ఫూర్తిదాయకమైన కథ ఉంది. ముకుల్ చౌదరి రాజస్థాన్‌లోని ఒక సాధారణ సైనిక కుటుంబం నుండి వచ్చాడు. అతని తండ్రి భారత సైన్యంలో జవాన్‌గా దేశ సేవ చేశారు. "పోరాటం నా రక్తంలోనే ఉంది" అని ముకుల్ గర్వంగా చెబుతుంటాడు. చిన్నప్పటి నుండి క్రమశిక్షణతో కూడిన వాతావరణంలో పెరిగిన ముకుల్, తన తండ్రి నుండి మొండి పట్టుదలను నేర్చుకున్నాడు. మైదానంలో ఎంతటి క్లిష్ట పరిస్థితులు ఎదురైనా లొంగిపోకుండా పోరాడే గుణం అతనికి తన తండ్రి వల్లే వచ్చిందని మ్యాచ్ అనంతరం ముకుల్ భావోద్వేగంతో వెల్లడించాడు. ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన మ్యాచ్‌లో లక్నో జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు ముకుల్ క్రీజులోకి వచ్చాడు. సునీల్ నరైన్, మిచెల్ స్టార్క్ వంటి ప్రపంచ స్థాయి బౌలర్లను ఎదుర్కోవడం ఏమాత్రం సులభం కాదు. కానీ ముకుల్ ఏమాత్రం బెదరకుండా తన బ్యాట్‌కు పనిచెప్పాడు. మైదానం నలుమూలలా సిక్సర్ల వర్షం కురిపించాడు. ముఖ్యంగా డెత్ ఓవర్లలో అతను ఆడిన తీరు చూస్తుంటే ఒక అనుభవం ఉన్న ఫినిషర్ ఆడుతున్నట్లుగా అనిపించింది. ముకుల్ చౌదరి ఎంఎస్ ధోనీకి వీరాభిమాని. "నేను చిన్నప్పటి నుండి ధోనీ భాయ్‌ని చూస్తూ పెరిగాను. మ్యాచ్‌ను చివరి వరకు తీసుకెళ్లి ఎలా ముగించాలో ఆయనను చూసే నేర్చుకున్నాను. నా బ్యాటింగ్ స్టైల్‌లో కూడా ఆయన ప్రభావం ఉంటుంది" అని ముకుల్ పేర్కొన్నాడు. లక్నో జట్టు డైరెక్టర్ టామ్ మూడీ కూడా ముకుల్ బ్యాటింగ్‌ను మెచ్చుకుంటూ.. అతను జట్టుకు దొరికిన అసలైన ఆణిముత్యం అని కొనియాడారు. ముకుల్ ప్రయాణం అంత సులభంగా సాగలేదు. రాజస్థాన్ దేశవాళీ క్రికెట్‌లో నిలదొక్కుకోవడానికి అతను ఎన్నో ఇబ్బందులు పడ్డాడు. కనీసం బ్యాట్ కొనుక్కోవడానికి కూడా ఇబ్బంది పడిన రోజులు ఉన్నాయని అతను గుర్తు చేసుకున్నాడు.

## బాబర్ అజామ్ సూపర్ ఫీట్!



పాకిస్థాన్ సూపర్ లీగ్?లో నిలకడగా రాణిస్తున్న పెషావర్ జల్మీ కెప్టెన్ బాబర్ అజామ్ టీ20 క్రికెట్?లో మరో కీలక మైలురాయి అందుకున్నాడు. ఈ లీగ్?లో తాజాగా కరాచీ కింగ్స్?తో జరిగిన మ్యాచ్?లో బాబర్ (87 పరుగులు) సూపర్ హాఫ్ సెంచరీతో అదరగొట్టాడు. ఈ క్రమంలోనే అతడు వెస్టిండీస్ దిగ్గజ క్రికెటర్ క్రిస్ గేల్ రికార్డ్? బ్రేక్ చేసి అరుదైన ఘనత సాధించాడు. ఇంతకీ అదేంటంటే?టీ20 క్రికెట్?లో బాబర్ తనదైన ముద్ర వేస్తున్నాడు. తాజాగా ఈ ఫార్మాట్?లో 12 వేల పరుగుల మైలురాయి పూర్తి చేసుకున్నాడు. అయితే 338 ఇన్నింగ్స్?ల్లోనే? బాబర్ ఈ మార్క్ అందుకోవడం విశేషం. ఈ నేపథ్యంలోనే అత్యంత తక్కువ ఇన్నింగ్స్?ల్లో 12వేల టీ20 రన్స్? పూర్తి చేసుకున్న బ్యాటర్?గా వరల్డ్? రికార్డ్ కొట్టాడు. ఇదివరకు ఈ ఘనత క్రిస్ గేల్ పేరిట ఉండేది. అతడు 343 ఇన్నింగ్స్?లో ఈ ఫీట్ అందుకున్నాడు. తాజాగా బాబర్ అది బ్రేక్ చేశాడు. ఇక ఈ లిస్ట్?లో టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మూడో స్థానంలో ఉన్నాడు. విరాట్ 360 ఇన్నింగ్స్?లో ఈ ఫీట్ సాధించాడు. కాగా, టీ20ల్లో 12 వేల పరుగులు పూర్తి చేసిన పాకిస్థాన్ రెండో బ్యాటర్?గా బాబర్ నిలిచాడు. అతడి కంటే ముందు మాజీ బ్యాటర్ షోయబ్ మాలిక్ ఈ ఘనత అందుకున్నాడు. షోయబ్ 557 మ్యాచ్?ల్లో 13,571 చేశాడు. 2015లో వన్డేల్లో అరంగేట్రం చేసిన బాబర్ ఆ ఫార్మాట్?లోనూ పలు ఘనతలు సాధించాడు. గతంలో 97 ఇన్నింగ్స్‌ల్లోనే 5,000 వన్డే పరుగులు పూర్తి రికార్డ్ కొట్టాడు. ఈ ఫార్మాట్?లో అత్యంత తక్కువ ఇన్నింగ్స్?లో ఈ ఫీట్ సాధించిన బ్యాటర్?గానూ బాబర్ రికార్డు క్రియేట్ చేశాడు. 2021లో వన్డే ర్యాకింగ్స్?లో టాప్ ప్లేస్? కూడా దక్కించుకున్నాడు. ఇక ఇప్పటిదాకా బాబర్ వన్డేల్లో 140 మ్యాచ్?ల్లో 6501 పరుగులు చేశాడు. ఇందులో 20 సెంచరీలు ఉన్నాయి. ఇక మ్యాచ్ విషయానికొస్తే, తొలుత బ్యాటింగ్ చేసిన పెషావర్ 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 243 పరుగులు చేసింది. బాబర్ (87) హాఫ్ సెంచరీతో రాణించగా, కుశాల్ మెండిస్ (109 పరుగులు, 52 బంతుల్లో) సెంచరీతో అదరగొట్టాడు. చివర్లో అబ్దుల్ సమద్ (40 పరుగులు, 12 బంతుల్లో: 3 ఫోర్లు, 4 సిక్స్?లు) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. దీంతో పెషావర్?కు భారీ స్కోర్ దక్కింది. అనంతరం ఛేదనలో కరాచీ చేతులెత్తేసింది. 16.1 ఓవర్లలో 87 పరుగులకే కుప్పకూలింది. అజామ్ ఖాన్ (25 పరుగులు) టాప్ స్కోరర్. పెషావర్ బౌలర్ల ధాటికి నిలవలేకపోయిన కరాచీ ఘోర ఓటమి మూటగట్టుకుంది. ఇఫ్తికార్ అహ్మద్, నహిద్ రానా, సుఫియాన్ ముకీమ్ తలో 3, షరీఫుల్ ఇస్లామ్ 1 వికెట్ దక్కించుకున్నారు. ఆల్?రౌండ్ షో ప్రదర్శన చేసిన పెషావర్ 159 పరుగుల భారీ తేడాతో నెగ్గింది.



## అరుంధతి చౌదరికి స్వర్ణం

భారత క్రీడారంగంలో మరో ధ్రువతార మెరిసింది. అడ్డంకులు ఎన్ని ఎదురైనా, సంకల్పం బలంగా ఉంటే విజయం వరిస్తుందని రాజస్థాన్‌కు చెందిన బాక్సర్ అరుంధతి చౌదరి నిరూపించారు. మంగోలియాలోని ఉలాన్‌బాటర్ వేదికగా జరిగిన ఆసియా బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఆమె స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుని దేశ ఖ్యాతిని ఖండాంతరాలకు చాటారు. ముఖ్యంగా మూడేళ్ల పాటు గాయంతో పోరాడి, రింగుకు దూరమైన తర్వాత ఆమె సాధించిన ఈ విజయం క్రీడాకారులకు గొప్ప స్ఫూర్తినిస్తోందనే చెప్పాలి. అరుంధతి గెలుపుతో ఆమె స్వగ్రామమైన కోటలో పండుగ వాతావరణం నెలకొంది. మంగోలియాలో జరుగుతున్న ఆసియా బాక్సింగ్ ఎలైట్ ఛాంపియన్‌షిప్‌లో అరుంధతి చౌదరి అద్భుతమైన ఫామ్‌ను కనబరిచారు. గురువారం 70 కేజీల ఫైనల్ మ్యాచ్‌లో ఆమె ప్రత్యర్థి బక్త్? సెడిష్? (కజకిస్థాన్?)పై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించి 4-1 స్కోరుతో ఘనవిజయం సాధించారు. కజకిస్థాన్ వంటి బలమైన దేశాల నుంచి వచ్చిన బాక్సర్లను ఓడించి పసిడి పతకాన్ని ముద్దాడటం సామాన్యమైన విషయం కాదు. నిఖత్ జరీన్, లవ్లీనా బోర్గోహైన్ వంటి వరల్డ్ ఛాంపియన్లతో కూడిన భారత జట్టులో అరుంధతి తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. అరుంధతి ప్రయాణం పూల బాట ఏమీ కాదు. మణికట్టుకు తీవ్రమైన గాయం కావడంతో ఆమె దాదాపు మూడేళ్ల పాటు బాక్సింగ్ రింగుకు దూరమయ్యారు. ఈ క్రమంలో ముంబయిలో ఆమెకు రెండు సార్లు శస్త్రచికిత్సలు జరిగాయి. వైద్యుల పర్యవేక్షణలో ఉంటూ మానసిక ధైర్యాన్ని కోల్పోకుండా ఆమె చేసిన పోరాటాన్ని ఆమె తండ్రి సురేష్ చౌదరి వనవాసంతో పోల్చారు. గాయం నుంచి కోలుకున్న కేవలం ఆరు నుంచి ఎనిమిది నెలల కాలంలోనే ఆమె మళ్లీ ఫామ్?లోకి రావడం విశేషం. పట్టుదలే ఆమెను మళ్లీ ఛాంపియన్‌గా మార్చింది. అరుంధతి స్వర్ణం గెలిచిన వార్త తెలియగానే కోటలోని ఆమె నివాసం వద్ద కోలాహలం మొదలైంది. ఈ విజయం గురించి ఆమె తల్లిదండ్రులు మాట్లాడుతూ ఎంతో భావోద్వేగానికి గురయ్యారు. "నా కూతురు రాజస్థాన్‌కు మాత్రమే కాదు, దేశం మొత్తానికి గర్వకారణంగా నిలిచింది" అని తండ్రి సురేష్ చౌదరి ఆనందం వ్యక్తం చేశారు. ఆసియా స్థాయిలో ఇంతటి పోటీని ఎదుర్కొని గెలవడం గర్వంగా ఉందన్నారు. ఆమె తల్లి సునీతా చౌదరి మాట్లాడుతూ నేటి కాలంలో కుమారుల కంటే కుమార్తెలే దేశానికి ఎక్కువ కీర్తిని తీసుకువస్తున్నారని గర్వంగా చెప్పారు. అరుంధతి గత కొద్దికాలంగా వరుస విజయాలతో దూసుకుపోతున్నారు. నోయిడాలో జరిగిన వరల్డ్ కప్‌లో స్వర్ణం గెలిచిన ఆమె, ఆ తర్వాత స్పెయిన్‌లో జరిగిన 'బాక్సామ్' ఇంటర్నేషనల్ టోర్నీలో 70 కేజీల విభాగంలో పసిడి పతకాన్ని సాధించారు. ఇప్పుడు ఆసియా ఛాంపియన్‌షిప్‌లో కూడా అదే జోరును కొనసాగించి తన ఆధిపత్యాన్ని చాటుకున్నారు. సెమీఫైనల్ అలాగే ఫైనల్ మ్యాచ్‌లలో ఆమె చూపిన తెగువ చూస్తుంటే, రాబోయే పెద్ద టోర్నీలకు ఆమె పవర్ఫుల్?గా సిద్ధమైనట్లు అర్థమవుతుంది. అరుంధతి కోచ్ అశోక్ గౌతమ్ ఆమె సాధించిన విజయాన్ని కొనియాడారు. "ఈ టోర్నీలో ప్రపంచస్థాయి బాక్సర్లు పాల్గొన్నారు. ఇక్కడ స్వర్ణం గెలుచుకోవడం అంటే దాదాపు వరల్డ్ కప్ గెలిచినట్లే" అని అభిప్రాయపడ్డారు. నిఖత్ జరీన్, లవ్లీనా వంటి దిగ్గజాల సమక్షంలో అరుంధతి ఇంతటి ప్రదర్శన చేయడం ఆమె ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేస్తుందన్నారు. ఆమెలోని టెక్నిక్ స్పీడ్ ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారాయని వివరించారు. ఆసియా టైటిల్ సాధించిన తర్వాత అరుంధతి విశ్రాంతి తీసుకోవాలని అనుకోవడం లేదు. త్వరలోనే ఆమె కోటకు చేరుకుని, ఆ తర్వాత గ్లాస్గోలో జరగబోయే కామన్వెల్త్ గేమ్స్ కోసం సిద్ధం కానున్నారు. దీనికోసం ఆమె ఉజ్బెకిస్థాన్ లేదా అమెరికాలో ప్రత్యేక శిక్షణ తీసుకునే అవకాశం

## ఆర్సీబీకి కొత్త రోల్ మోడల్ సత్తా వైభవ్ సూర్యవంశీ!




వైభవ్ సూర్యవంశీ.. భారత క్రికెట్ ఆకాశంలో ధ్రువతారలా మెరుస్తున్న 15 ఏళ్ల వండర్ కిడ్. ఒక్క ఏడాదిలోనే ప్రపంచ క్రికెట్ చూపు తనవైపు తిప్పుకున్న ఈ కుర్రాడు ప్రస్తుతం రాజస్థాన్ రాయల్స్ జట్టులో ఉన్నాడు. అయితే భవిష్యత్తులో వైభవ్ ఏ జట్టుకు ఆడనున్నాడు? రాజస్థాన్‌లోనే కొనసాగుతాడా లేక మరేదైనా పెద్ద టీమ్ అతడిని ఎగరేసుకుపోతుందా? అన్న చర్చ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయ్యింది. ముఖ్యంగా వైభవ్ తర్వాతి మకాం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కావచ్చని వినిపిస్తున్న వార్తలు ఫ్యాన్స్‌లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. బీహార్ రాజధాని పాట్నాలో జెనెక్స్ అకాడమీ నడుపుతున్న మనీష్ ఓజా దగ్గరే వైభవ్ క్రికెట్ ఓనమాలు నేర్చుకున్నాడు. వైభవ్ టాలెంట్ గురించి మనీష్‌కు తెలిసినంతగా ఎవరికీ తెలియదు. తాజాగా టీవీ9కి ఇచ్చిన ఎక్స్‌క్లూజివ్ ఇంటర్వ్యూలో మనీష్ ఓజా ఒక ఆసక్తికరమైన విషయాన్ని వెల్లడించారు. భవిష్యత్తులో విరాట్ కోహ్లీ ఐపీఎల్ నుంచి తప్పుకుంటే, ఆర్సీబీకి ఒక కొత్త రోల్ మోడల్ కావాలని, ఆ స్థానాన్ని భర్తీ చేసే సత్తా వైభవ్ సూర్యవంశీకి మాత్రమే ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. బ్రాండ్ వాల్యూ పరంగా కోహ్లీ ఇమేజ్‌ను కొనసాగించే సత్తా వైభవ్‌కు ఉందని ఆయన చెప్పుకొచ్చారు. 2028 సీజన్ కంటే ముందు జరిగే మెగా వేలంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వైభవ్ కోసం సర్వశక్తులు ఒడ్డుతుందని కోచ్ మనీష్ ఓజా జోస్యం చెప్పారు. "ప్రతి టీమ్‌కు ఒక బ్రాండ్ అంబాసిడర్ కావాలి. రాజస్థాన్ రాయల్స్‌లో వైభవ్, యశస్వి బ్యాటింగ్ చేసినంత సేపు టీవీ చూసి తర్వాత ఆపేసే వారు చాలా మంది ఉన్నారు. చెన్నైలో ధోనీ తర్వాత టీమ్‌ను ఎవరు చూస్తారు? అందుకే ఆర్సీబీ తన భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని వైభవ్‌ను కొనుగోలు చేసేందుకు ఎంతకైనా తెగిస్తుంది" అని ఆయన వ్యాఖ్యానించారు. కోచ్ మాటలు వినడానికి ఆసక్తికరంగా ఉన్నా.. క్షేత్రస్థాయిలో ఇది అంత సులభం కాదు. ఏ జట్టు అయినా తమ వద్ద ఉన్న అత్యుత్తమ ఆటగాళ్లను వదులుకోవడానికి ఇష్టపడదు. ముఖ్యంగా రాజస్థాన్ రాయల్స్ వైభవ్ సూర్యవంశీ లాంటి అరుదైన ప్రతిభను వెలికితీసి అతనికి గుర్తింపు తెచ్చింది. మెగా వేలం నిబంధనల ప్రకారం ప్రతి టీమ్ 4 నుంచి 6 మంది ఆటగాళ్లను రిటైన్ చేసుకునే అవకాశం ఉంటుంది. రాజస్థాన్ ఖచ్చితంగా వైభవ్‌ను రిటైన్ చేసుకునేందుకే మొగ్గు చూపుతుంది. వైభవ్ కూడా ఒకవేళ తనకు తానుగా రిలీజ్ చేయమని కోరితే తప్ప, అతను జట్టును వీడే అవకాశం లేదు. ప్రస్తుతం వైభవ్ సూర్యవంశీ వయస్సు కేవలం 15 ఏళ్లే. అంటే అతని ముందు సుదీర్ఘమైన కెరీర్ ఉంది. 2027 చివరిలో జరిగే మెగా వేలం నాటికి వైభవ్ మరింత రాటుదేలే అవకాశం ఉంది. అప్పుడు అతని ధర రూ.10 నుంచి 12 కోట్ల పైమాటే ఉంటుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మరి ఆర్సీబీ ఆశలు నెరవేరుతాయా? లేదా రాజస్థాన్ తన స్టార్ ప్లేయర్‌ను భద్రంగా కాపాడుకుంటుందా? అనేది వేచి చూడాలి.

## అర్జున్ టెండూల్కర్ జోస్యం నిజమైంది!




ఐపీఎల్ 2026 సీజన్లో భాగంగా లక్నో సూపర్ జెయింట్స్ యువ ప్లేయర్ ముకుల్ చౌదరి కేకేఆర్ పై అద్భుత ఇన్నింగ్స్ ఆడి రాత్రికి రాత్రే స్టార్‌గా మారిపోయాడు. అయితే ముకుల్ చౌదరి ప్రతిభను ప్రపంచం గుర్తించడానికంటే ముందే అర్జున్ టెండూల్కర్ పసిగట్టాడు. ఐపీఎల్ ప్రారంభానికి ముందు ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న అర్జున్ టెండూల్కర్.. నెట్స్‌లో ముకుల్ సిక్స్ కొట్టే సామర్థ్యం చూసి తాను ఆశ్చర్యపోయానని.. ముకుల్ గ్రౌండ్ నలుమూలలా సిక్సర్లు బాదగలడని అప్పుడు చెప్పాడు. ఇప్పుడు ముకుల్ చౌదరి హీరోగా మారడంతో ఆ పాత వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈడెన్ గార్డెన్స్ వేదికగా కేకేఆర్‌తో జరిగిన ఉత్కంఠ పోరులో ముకుల్ చౌదరి వీరవిహారం చేశాడు. కేవలం 7 సిక్సర్లతో అజేయంగా 54 పరుగులు చేసి, ఓడిపోతుందనుకున్న లక్నో జట్టును గెలిపించాడు. ముఖ్యంగా మహేంద్ర సింగ్ ధోనీ స్టైల్‌లో అతను కొట్టిన 'హెలికాప్టర్ షాట్' మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచింది. చివరి ఓవర్‌లో 14 పరుగులు అవసరమైన తరుణంలో వైభవ్ అరోరా బౌలింగ్‌లో ఐదో బంతికి సిక్స్ కొట్టి స్కోరు సమం చేశాడు. ఆఖరి బంతికి సింగిల్ తీసి లక్నోకు అపురూప విజయాన్ని అందించాడు. అర్జున్ టెండూల్కర్ గతంలో ముంబై ఇండియన్స్ జట్టులో ఉన్నప్పటికీ.. ఈ సీజన్లో లక్నో సూపర్ జెయింట్స్ అతడిని కొనుగోలు చేసింది. అర్జున్ టెండూల్కర్ ఓ ఫాస్ట్ బౌలింగ్ ఆల్‌రౌండర్. ఇంకా లక్నో తరఫున అరంగేట్రం చేసే అవకాశం రాకపోయినప్పటికీ.. నెట్స్ ప్రాక్టీస్‌లో తన సహచర ఆటగాడు ముకుల్ చౌదరి సామర్థ్యాన్ని పసిగట్టి అర్జున్ టెండూల్కర్ ప్రశంసించడం విశేషం. పాయింట్, స్క్వేర్ లెగ్, అప్పర్ కట్.. ఇలా ముకుల్ చౌదరి అన్ని రకాల షాట్లు ఆడగలడని అర్జున్ టెండూల్కర్ కొనియాడాడు. ముందుగా బ్యాటింగ్ చేసిన కేకేఆర్ 4 వికెట్ల నష్టానికి 181 పరుగులు చేసింది. కామెరూన్ గ్రీన్ తన రెండో బంతికే రిషబ్ పంత్‌ను ఔట్ చేసి శుభారంభం ఇచ్చినప్పటికీ.. చివరి ఓవర్లలో భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. చివరి రెండు ఓవర్లలో లక్నోకు 30 పరుగులు అవసరమవ్వగా.. గ్రీన్ తన ఓవర్లో 16 పరుగులు సమర్పించుకున్నాడు. దీనికి తోడు ముకుల్ చౌదరి మెరుపులు తోడవ్వడంతో కేకేఆర్‌కు మరో ఓటమి తప్పలేదు.

Edited & Printed by:Vulloju Srinivas Published & Owned by:Shabari Media HousePlot No. 596/B, Defence Colony Malkajgiri, Medchal District Telangana, India
RNI No.: TGTEL/25/A4103 Contact:Mobile: 9848588616 Email: vsrinivasetv@gmail.com